A - 000396

Vol. IV

Book - 1

2nd September, 1985

(Tuesday)

11 Bhadra, 1907 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 1 |
| Short Notice Questions and Answers | 38 |
| Written Answers to Questions | 45 |
| Point of Information<br>re : Statement made by Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees | 65 |
| Announcement<br>re : Laying of Papers on the Table of the House-Matters Under Rule 329 and 74 and Papers laid on the Table of the House etc. included in the agenda for 2-9-1915. | |

Printed by ...
Director of ...

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFEICERS

| | |
|---|---|
| Speaker : | ... Sri G. Narayana Rao |
| Deputy Speaker : | ... Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairmen : | ... Smt. Y. Sita Devi |
| | ... Sri M. Rajaiah |
| | ... Sri H.B. Narse Goud |
| | ... Sri K. Yerram Naidu |
| | ... Sri D. Sripada Rao |
| | ... Sri C. Narsi Reddy |
| Secretary : | ... Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries : | ... Sri A. V. G. Krishna Murthy |
| | Sri C. Venkatesam |
| Assistant Secretaries : | ... 1. Sri P. Bashaiah |
| | ... 2. Sri N. Pattabhirama Rao |
| | ... 3. Sri P. Satyanarayana Sastry |
| | ... 4. Sri P.V.K.L.N.V. Raghava Sarma |
| | ... 5. Sri V.V. Subrahmanyam |
| | ... 6. Sri K.R. Gopal |
| | ... 7. Sri T. Muralidhara Rao |
| | ... 8. Sri V.V. Bhaskara Rao |
| | ... 9. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter : | ... Smt. M.V.S. Jayalakshmi |

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- మన దేశం పారిశ్రామికంగా ముందడుగు వేస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించవలసిన రోజులువచ్చాయి. మంత్రిగారు తమ సమాధానంలో లేదని, అవునని అన్నారు. ఏది లేదో, ఏది అవునో తెలియడం లేదు. మన రాష్ట్రంలో వున్న సహజ వనరులను ఉపయోగించుకొనడానికి వీలుగా కావలసిన టెక్నికల్ కోర్సులను పెడితే నిరుద్యోగ సమస్యను తీర్చడమే కాక వారికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుంది. మెరైన్ ఇంజనీరింగ్ కోర్స్ వల్ల డీప్ ఫిషింగ్‌కి ఉపయోగం వుంటుంది. రాయలసీమలో ఖనిజాలు బాగావున్నాయి కాబట్టి రాయలసీమలో ఈ కోర్సుని ప్రవేశపెట్టవచ్చు అందువల్ల మన వనరులను ప్లాన్ చేయడానికి వీలుగా కోర్సులు ప్రవేశపెడతారా ? కొన్ని యూనివర్శిటిలలో పెట్టారన్నారు. వాటికి యు జి సి అనుమతి యిచ్చిందా ? గ్రాంట్స్ వస్తున్నాయా ?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు :- ప్రభుత్వ అధీనంలో ఇంజనీరింగ్ కాలేజీలు ఏమీలేవు. అన్ని కాలేజీలు యూనివర్శిటీ అధీనంలో వుండి నడుస్తున్నాయి. ఇప్పటికీ వరంగల్ ఇంజనీరింగ్ కాలేజిలో మెటలర్జీ కోర్స్, కెమికల్ ఇంజనీరింగ్ ఎం టెక్, ఆంధ్ర యూనివర్శిటీలో బి.టెక్ కెమికల్ ఇంజనీరింగు, పెట్రో కెమికల్ ఇంజనీరింగు కోర్సులు నడుపుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో బైయో కెమికల్ ఇంజనీరింగు, మైనింగు నడుపుతున్నారు. వేంకటేశ్వర యూనివర్శిటీలో కెమికల్ ఇంజనీరింగు బి.టెక్ నడుపుతున్నారు. ఇప్పటికే అన్ని కాలేజీలలో సంవత్సరానికి 555 మంది తయారవుతున్నారు. అవసరమనుకొంటే ఈ యూనివర్శిటీలకు సూచన యివ్వడం జరుగుతుంది.

శ్రీ హెచ్.బి. నరస గౌడ్ (మడకసిర) :- అనంతపురంలో ఆయిల్ టెక్నాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ 1939 నుంచి వుంది, ఈ మధ్య దానిని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వారు స్వాధీనం చేసుకొన్నారు. దానిలో ఈ కోర్స్ పెడతామన్నారు. కాబట్టి అక్కడ కెమికల్ ఇంజనీరింగు కోర్స్ పెట్టేఆలోచన ఏమైనా వుందా లేదా ?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :- ఆ ఇన్‌స్టిట్యూట్‌ని తీసుకొన్న విషయం వాస్తవం. దానిలో కెమికల్ ఇంజనీరింగు కోర్స్ పెట్టే విషయం తెలియదు. ఈ కోర్సులు నడుపుతున్న కాలేజీలకు యు జి సి పెర్మిషన్ యిచ్చినది. గ్రాంట్స్ వస్తున్నాయి.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : పెట్రో కెమికల్, మెరైన్ ఇంజనీరింగు కోర్సులు కొన్ని యూనివర్శిటీలో వున్నాయి. అక్కడ సీట్స్ అన్నీ ఫిల్ అప్ అవుతున్నాయా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :- ఇంజనీరింగ్ సీట్స్ గురించి ఎంత డిమాండ్ వున్నది వారికి తెలియనిది కాదు. ఫిల్ అప్ కాకపోవడమనే ప్రశ్నలేదు. మన రాష్ట్రములో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 5000 మంది నిరుద్యోగులుగా వున్నారు. ఈ పరిస్థితులలో ఇంకా అవసరమనుకొంటే ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టడానికి ఆలోచిస్తాం.

డా. కె. వీరయ్య (వేమూరు) :- చీరాల కాలేజీలో బి.ఎస్‌సి. కెమికల్ ఇంజనీరింగ్ కోర్స్ పెట్టడానికి అనుమతి యిచ్చారు. అక్కడ వసతి, పరికరాలు అన్నీ వున్నది లేనిదీ గమనించారా? (జవాబులేదు).

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- డీప్ ఫిషింగ్‌కి మెరైన్ ఇంజనీరింగుకోర్సు చాలా ఉపయోగకరంగా వుంటుంది. అందువల్ల మెరైన్ ఇంజనీరింగు కోర్స్ పెట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- ఇప్పటికే రాష్ట్రములో ఉన్న ఇంజనీరింగు కాలేజీలలో వున్న కోర్సులగురించి చెప్పాను. అయినా వారు చెప్పిన సూచన పరిశీలింపబడుతుంది.

శ్రీ పి. శ్రీరాములు (వర్ధన్నపేట) :- మెరైన్ ఇంజనీరింగు, పెట్రోకెమికల్ ఇంజనీరింగు కోర్సులు కొన్నిచోట్ల వున్నాయన్నారు. జె ఎన్ టి యులో కాని, కాకతీయ యూనివర్శిటీలో కాని ఈ కోర్సులు లేవు. ఈ యూనివర్శిటీలలో ఈ రెండు సబ్జెక్ట్సు ప్రవేశపెడతారా? మనకు 800 కి.మీ. తీరప్రాంతం వుంది. గోదావరి బెల్టులో సర్వే చేస్తున్నారు. ఈ కోర్స్‌ల ప్రాముఖ్యత దృష్ట్యా ఆ యూనివర్శిటీలలో ఈ రెండు సబ్జెక్ట్సు పెడతారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :- ఉస్మానియా యూనివర్సిటీలో బైయో కెమికల్, మైనింగు ఇంజనీరింగు కోర్సులు వున్నాయి. ఆంధ్ర యూనివర్శిటీలో మెరైన్ ఇంజనీరింగు కోర్సు వుంది. తీరప్రాంతం వున్నందువల్ల కావలసిన చోట ఈ కోర్సులు ప్రవేశపెట్టడాని యూనివర్శిటీలకు సూచన యివ్వడం జరుగుతుంది.

శ్రీ కే. బాపిరాజు (కైకలూరు) : 5000 మంది అన్ ఎంప్లాయిడ్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ వున్నారన్నారు. అది అంత పెద్ద లెక్క కాదనుకొంటాను. అవసరాల దృష్ట్యా ఇంకా మన రాష్ట్రంలో ఇంజనీరింగు కాలేజీలు పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :- 5వేలమంది నిరుద్యోగులు వున్నారని చెప్పాను. ఈ సంవత్సరం మరో వేలమంది వస్తే మొత్తం పదివేలమంది నిరుద్యోగులవు

తారు. వీరిని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఇండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకొని కాలేజీలను పెంచే అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :- ప్రశ్న 132 పోస్టుపోన్ చేయబడింది.

## COLLECTION OF REGISTRATION FEES

133—

* 1073-Q-Sri D. Venkata Rao (Hyderabad) :- Will the Minister for Revenue be pleased to state.

(a) Whether it is a fact that Registration fees is being collected from ryots even for purchase of lands regarding construction of poultry farms, dairy farms and cattle sheds etc., on par with the lands purchased for constructing houses ;

(b) whether this procedure will adversely affect the interests of the agricultural producers and ryots; and

(c) if so, the nature of remission, the Government is going to propose to reduce the burden on roypts?

రెవెన్యూశాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :-

(ఎ) అవునండీ.

(బి) విధించే రుసుము ఒకే రీతిగా ఉంది. ఆ రుసుము వ్యవసాయ ఉత్పత్తిదార్లు/ రైతుల ప్రయోజనాలకు ఏ మాత్రం భంగం కలిగించనంత స్వల్పంగా ఉంది. చేసే సర్వీసులకే ఈ రుసుమును విధించడం జరుగుతున్నది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. వెంకటరావు :- డైరిఫారమ్, కోళ్ళఫారం, పశువుల కొట్టాలు ముఖ్యంగా పేదవారు, బడుగువర్గాలు పెట్టుకొనేవి. కనుక వాటికి ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ ఫీజ్ తగ్గించే ఆలోచన చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 1958లో ఈ రేటు నిర్ణయించారు. అప్పట్నుంచి పెంచలేదు. దానికి సంకోషించాలి. పదివేల రూపాయలలోపు ఒక్కపర్సెంటు, పదివేలకు మించి ప్రతి అయిదువందల రూపాయలకు ఆఫ్ పర్సెంటు మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజు చార్జి చేస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కు డి.ఆర్. డి. ఎ క్రింద పౌల్ట్రీఫారమ్స్ మొదలైన

వాటికి సహాయంచేయడం జరుగుతున్నది. దానిలో ఇబ్బందిలేదు. కనుక తగ్గించే ఆలోచనలేదు. ఇక పెంచే విషయం ఆలోచించాలి గాని తగ్గించే విషయం ఆలోచించడం న్యాయం కాదు.

శ్రీ డి. వెంకటరావు:- శ్రీ డి. ఆర్. డి. ఎ. సహాయం భూమి కొనటానికి కాదు కదా. ఆ సహాయం తరువాత అందుతుంది. కనుక పేదవర్గాలు ఈ ఫారమ్స్ పెట్టుకోవటానికి వీలుగా తగ్గించటానికి ఆలోచిస్తే బాగుంటుంది కదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : కోనేటప్పుడు గాని, అమ్మేటప్పుడు కాని సరానా పర్సన్‌కు అని వ్రాసుకోరు. పౌల్ట్రీ ఫారమ్ అని ఇల్లు కట్టుకోవచ్చు. మిస్ యూజ్ లయే ప్రమాదం వుంది కనుక రిజిస్ట్రేషన్ ఫీజ్ తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు.

శ్రీ హెచ్. బి. నరసగౌడ్ :- తరగతులు విభజించకుండా పనికిరాని భూమికి కూడా ఒకే రేటు వసూలు చేస్తున్నారు. కనుక భూమి క్లాసిఫికేషన్ జరిపించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇప్పుడు ధరలు పెరిగాయి కనుక వాల్యూన్ నిర్ణయించాము. ఒక పద్ధతి ప్రకారం నిర్ణయించాము. అది అమలు జరుగుతున్నది.

## ROAD BRIDGE ON GODAVARI NEAR KOTIPALLY

134—

*876-Q-Sri Kudupudi Prabhakara Rao (Amallapuram)—Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) Whether there is any proposal to construct a Road Bridge across the river Godavari (Gowtami branch) near Kotipalli and Mukteswaram;

(b) Mhether the Government conducted any Traffic Survey and got any feasibility report about the Bridge;

(c) If so, when the work will be commenced and by whom the Bridge work executed ?

రవాణా రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

ఎ. అవునండీ.

బి. లేదండీ.

సి. మంజూరు లభించిన తరువాత, ఆ వంతెన నిర్మాణపు పని చేపట్టనగును.

శ్రీ కుసీపూడి ప్రభాకరరావు :- ఈ రకమైన బ్రిడ్జున్ విషయంలో పూర్తిగా పరిశీలించవలసిందని కేంద్రప్రభుత్వం నుండి ఏమైనా కమ్యూనికేషన్ వచ్చిందా ? కట్టిన తరువాత వాటిపై యాబ్సల్యూట్ రైట్స్ కంట్రాక్టర్లకు ఇచ్చే అవకాశం వున్నదా ? టోల్ గేట్ గవర్నమెంటు ఫిక్స్ చేస్తుందా లేక కంట్రాక్టర్లు అడిగిన రేటును మనం అంగీకరించడం జరుగుతుందా ?

శ్రీ కె. జానారెడ్డి :- కేంద్రప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల ద్వారా ప్రైవేటు వ్యక్తుల ద్వారా బ్రిడ్జెస్ నిర్మాణం చేయడం మంచిదనే సూచనాపత్రం గవర్నమెంటుకు అందింది, ఏవిధంగా అనేది కేంద్రప్రభుత్వం నిర్ణయించలేదు. ఇంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కోటిపల్లి వంతెనకు పిలవడం జరిగింది. వారందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో వారు కొన్ని పాయింట్స్ రెయిజ్‌చేశారు. నిర్ణయం తీసుకోటానికి ముగ్గురు వ్యక్తులతో కమిటీ వేయడంజరిగింది. ఈ నెలాఖరుకు రిపోర్టు సబ్‌మిట్ చేయాలని చెప్పడం జరిగింది. రిపోర్టు వచ్చిన తరువాత విషయాలన్నీ తెలుస్తాయి. టోల్‌గేట్ రాష్ట్రప్రభుత్వమే నిర్ణయించాలనివుంది. ఒక కాలపరిమితి వరకూ వసూలుచేసు కోటానికి అనుమతిస్తుంది. యాబ్సల్యూట్ రైట్ రాష్ట్రప్రభుత్వానికే వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కిరేకల్) :- బ్రిడ్జున్ టేకప్ చేయటానికి నిర్ణయించామన్నారు. దాని ఎస్టిమేటెడ్ కాసుటు ఎంత ? ప్రైవేటువారికి ఇచ్చేటప్పుడు ఎంత వడ్డీ వేసుకోటానికి ఇస్తారు ? అసలు ప్రభుత్వపాలసీ ఏమిటి ? కంట్రాక్టు షరతులు ఏమిటి ? స్టాండర్డ్ ఆఫ్ వర్క్ ఎవరు పరిశీలిస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ వంతెనకు పన్నెండున్నర కోట్లరూపాయలు అవుతుందని అంచనా వెయడం జరిగింది. వివరంగా ఎస్టిమేట్లు తయారుచేయడం జరగలేదు. ప్రైవేటువారికి ఇవ్వాలా, ఏ విధంగా చెయ్యాలనే విషయాలపై చర్చలు జరుగుతున్నాయి. దానిపై కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేయలేదు.

శ్రీ కె. జనారెడ్డి: కంటిన్యూడ్ :- ఆ విషయములో రాష్ట్రప్రభుత్వము యొక్క పూర్తి అజ్మాయిషీ వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- వారికి ఎంత లాభం వేసుకోడానికి అవకాశం యిస్తున్నారు ? స్టాండర్డు ఆఫ్ వర్కును ఎవరుచూస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వ సూపర్విజన్‌లోనే పని జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతినగర్) :- 2 వంతెనల నిర్మాణానికి సంబంధించి మంత్రిగారు చెప్పింది ఏమంటే, కేంద్రము సూచనప్రాయంగా అనుమతించింది అన్నారు. ఆ అనుమతిని మీరు కోరారా ? లేకపోతే కేంద్రమే గైడ్‌లైన్సు యిచ్చిందా ప్రైవేటు కాంట్రాక్టర్సుకు యివ్వడానికి ?

శ్రీ కె. జానారెడ్డి :- మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరి వుండలేదు, రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచన చేసిన తరువాత పేపర్సులో ప్రకటన చేయడం జరిగింది. ఈ లోపల కేంద్రం నుంచి కూడ యీ సూచన వచ్చింది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- వారు ఎందుకు చేస్తారు ? గతములో ఎప్పుడు కూడ యీ ట్రెడిషను మన రాష్ట్రములో లేదు. వంతెనల నిర్మాణం ప్రైవేటు కాంట్రాక్టర్సు చేత చేయించబడె ఆనవాయితీ మన రాష్ట్రములో లేదు. అయినప్పుడు వారు యీ సూచన ఎందుకు చేశారు ? మీరుకోరారా అంటే దానికి చెప్పకుండా దాటవేస్తున్నారు. వారు చేశారంటే ఎందుకు చేశారు ?

శ్రీ కె. జానారెడ్డి :- మేము కోరలేదు అని చెప్పివున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- దానికి ఒక చట్టం లేకుండా ఎలా చేస్తారు ? లీగల్‌గా స్టాట్యూటరీ ప్రొవిజన్ ఏమివుంది ? ఏదో మేము అనుకున్నామంటే మీ మనస్సులో అది కూడ స్పష్టంగాలేదు. అట్లా యివ్వదలచుకున్నామంటే చట్టబద్ధంగా ప్రొవిజన్ వుందా ?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ విషయం కొత్తగా వున్నది గాబట్టి యీ ఆలోచన వచ్చిన వెంటనే యీ ఆలోచన ప్రకటిస్తే దాని రియాక్షను ఏ విధంగా వుంటుంది, ఎంత మంది తయారు అవుతారు అనేది తెలుసుకోడానికి...

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- చట్టం లేకుండా ఎట్లా ఆలోచన చేస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- దానికి లీగల్ పరిస్థితులు ఏ విధంగా వుంటాయి, యితర పరిస్థితులు ఏ విధంగా వుంటాయి. యితర దేశాలలో ఎక్కడైనా వుందా, వాటి లీగల్ పొజిషన్ ఏమిటి, ఏ విధమైనటువంటి పద్ధతిలో చేయాలనే దానికి ఒక కమిటీని నియమించడం జరిగింది. ఛీఫ్ ఇంజనీరు, ప్రొఫెసరు సత్యనారాయణగారు, రాఘవాచారిగారు, రీజినల్ యింజనీరింగు కాలేజీ ప్రొఫెసరు - యీ ముగ్గురితో ఒక కమిటీని వేయడం జరిగింది. లీగాలిటీ యితర విషయాలు అన్ని ఆలోచన చేస్తున్నారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత అది పరిశీలనకు తీసుకోబడుతుంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :- ప్రభుత్వానికి అభిప్రాయంరాగానే అమెరికాలో వుంది. యితర దేశాలలో వుంది గాబట్టి చేద్దాము అన్నారు. కమిటీని వేశారు. ప్రొఫెసర్సు వున్నారు. యింజనీర్సు వున్నారు. మనకు యిప్పుడున్నటువంటి రాజ్యాంగం ప్రకారం యిప్పుడున్నటువంటి నిబంధనల ప్రకారం అయితే పబ్లిక్ సెక్టారులో ప్రభుత్వం అయినా చేయాలి లేకపోతే ప్రభుత్వం కాంట్రాక్టర్సు ద్వారా అయినా చేయించాలి. అది కూడ ప్రభుత్వం చేసినట్లుగానే. కాబట్టి సంపూర్ణంగా ప్రైవేటు వ్యక్తులకు యిచ్చే పద్ధతి యిప్పుడున్నటువంటి పద్ధతిలో కొనసాగవడం లేదు. ప్రభుత్వం తలచుకొంటే అటువంటి అవకాశం చేజిక్కించుకోడానికి ప్రత్యేకమైనటువంటి ఒక చట్టాన్ని తీసుకురావాలి. వేరే మార్గం లేదు. లీగల్ డిపార్టుమెంటులో ఎగ్జామిన్ చేయించారా? లేకపోతే ప్రొఫెసర్సుకు అప్పజెప్పి అన్ని ఆలోచన చేయుమని చెప్పారా? ఇటువంటి బృహత్తర విషయాల మీద శాసనసభలో చర్చకు పెట్టి అవసరమైన కమిటీల ద్వారా పరిశీలింపజేసే బదులు ఒకరిద్దరు ప్రొఫెసర్సుకు అప్పజెప్పడం అంటే ఆషామాషీగా వుంటుంది. ఇంత బృహత్తరమైనటువంటి కార్యక్రమం గురించి శాసనసభలో చర్చకు పెట్టడానికి, లీగల్‌గా ఎగ్జామిన్ చేయించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ కె. జానారెడ్డి :- లీగల్‌కు సంబంధించిన అన్ని విషయాలతోపాటు వారి చర్చించి లీగల్ సలహాలు తీసుకొని-రిపోర్టు సబ్మిట్ చేసిన తరువాత ఉన్నటువంటి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వుంటే, చట్టానికి సవరణలు అవసరమైతే అసెంబ్లీ ముందుకు వస్తాము. అప్పుడు యీ విషయాలు అన్ని కూలంకుషంగా చర్చించడానికి అవకాశం వుంటుంది.

శ్రీ వి. మోహన రంగారావు (విజయవాడ పడమర) :- హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్ళే నేషనల్ హైవే మీద నల్లగొండ జిల్లాలో కట్టంగూర్‌వద్ద చిన్న బ్రిడ్జి వుంది. దాదాపు నాలుగైదు సంవత్సరాల నుండి సుంకం వసూలు చేస్తున్నారు? ఇప్పటికే వసూలు చేస్తున్నారు. దానికి కాలపరిమితి ఏమైనా వుందా? గోదావరిలాంటి పెద్ద బ్రిడ్జిల మీద తీసివేయడం జరిగింది. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుందని అభిప్రాయం వుంది. దానిని రౌడి మామూలుగా పేలె అవుతున్నాము. లెజిస్లేటర్సుకు ఏమైనా ఎగ్జామిషన్ వుందా?

శ్రీ కె. జానారెడ్డి :- సెంట్రల్ గవర్నమెంటు ద్వారా కట్టబడినటువంటి బ్రిడ్జెస్‌కు యింతకు ముందు లేదు. కొద్ది సంవత్సరాలకు పూర్వము ఆ పద్ధతి ప్రవేశపెట్టి 20 లక్షలు, 25 లక్షలుపైబడిన బ్రిడ్జిలకు వసూలు చేయాలనే నియమం అక్కడ కొనసాగుతున్నది. సెంట్రల్ గవర్నమెంటు ద్వారా కట్టబడినటువంటి-నేషనల్ హైవే మీద- ఏ బ్రిడ్జిని అయినా సరే, ఆ డబ్బు పూర్తి అయ్యేవరకు-సెంట్రల్ గవర్నమెంటు వసూలు

చేయడం జరుగుతుంది. కేవలం ఎగ్జిబిట్యూషన్, సూపర్విజన్ మాత్రము రాష్ట్రప్రభుత్వానిది. దాని కాలపరిమితి ఎంత వుండి. ఎంత రియలైజు అయింది అనేది మరోకసారి ప్రశ్న వేస్తే చెబుతాను. పోతే ఎం ఎల్ ఎ. లకు మినహాయింపు ఏమీలేదు. ప్రభుత్వ వెహికల్స్‌కు మినహాయింపు వుంది.

## TEACHERS WORKING WITH BOGUS CERTIFICATES

135—

*199-Q — Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana (Miryalaguda) - Will the Minister for Education be pleased to state :

(a) the number of complaints received regarding the teachers working with bogus certificates in all the districts during the last five years;

(b) the number of complaints enquired into and the guilty punished;

(c) the time by which the left-Over complaints be completed?

విద్యాశాఖమంత్రి :- శ్రీ [illegible]

ఎ) తొమ్మిది ఫిర్యాదులు అందాయి.

బి) వాటిలో ఆరు ఫిర్యాదులు గురించి విచారణ జరిగింది. ఎనిమిది మంది ఉపాధ్యాయులను సర్వీసు నుండి తొలగించడం జరిగింది.

సి) వీలైనంత త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- 9 ఫిర్యాదులు అందాయి అంటున్నారు. దాదాపు రాష్ట్రంలో వేయి మంది దొంగ సర్టిఫికెట్సు మీద పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. పత్రికలలో కొన్ని పేర్లతోసహా వచ్చాయి. ఉద్యోగి ఒకసారి వుద్యోగములో చేరిన తరువాత ఆ సర్టిఫికెటు ఎంతవరకు కరక్టు అనేది తెలుసుకొనవలసిన బాధ్యత విద్యాశాఖకు లేదా? ఎంత మంది విషయం తెలుసుకున్నారు? అగ్రికల్చర్ యూనివర్శిటీలో దొంగ సర్టిఫికెట్సు తేలాయి, పోయిన సంవత్సరం విషయం మీరే చెబుతున్నారు. ఉద్యోగానికి దొంగసర్టిఫికెట్లు, కుల సర్టిఫికెట్లు దొంగ సర్టిఫికెట్లు. ఈ దొంగ సర్టిఫికెట్లను వెదకి పట్టుకొండి. దానివల్ల వాస్తవానికి వుద్యోగం రావలసిన వాడికి రావడం లేదు. అర్హత లేనివాడికి వస్తున్నది. దానిని సరిగా పరిశీలించడానికి ప్రయత్నం చేస్తారా? ఈ 9ఫిర్యాదులు వచ్చి ఎంత కాలం అయింది

యిప్పటి వరకు విచారణ జరిగిందా, ప్రొసెస్ ఏమిటి? మిగతా అందరి విషయములో ప్రతి సర్టిఫికెటును పరిశీలించడానికి ఏమి మిషనరీని ఏర్పాటు చేస్తున్నారు?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- 20-4-1980వ తేదీ ఉదయం పేపరులో యీ కంప్లేంట్సు వచ్చినవి. వాటి మీద ఐ.జి. సి.బి, సి ఐ డి వారిని కేసులు దర్యాప్తు చేయుమని చెప్పాను. నేరస్తులను పట్టుకోవడం రెపర్ చేయడం జరిగింది. ఈ విషమైన కంప్లేంట్సు నాలుగుజిల్లాల నుండి ఎక్కువగా వచ్చినవి. నల్లగొండలో 173 మంది సర్టిఫికెట్సు వేరిఫై చేయిస్తే 36 మందివి బోగస్ అని తేలింది. కరీంనగర్‌లో 145లో 17, రంగారెడ్డి జిల్లాలో 10లో 7, హైదరాబాదులో 3లో 1 బోగస్ అని తేలినవి-వేరిఫై చేసిన తరువాత-మొత్తం 61 సర్టిఫికెట్సు బోగస్ తేలినవి. కనుక అన్ని ఎపాయింటింగు అథారిటీస్‌కు ఆదేశాలు యిచ్చాము-వాటిని వెరిఫై చేయించి వాటి మీద చర్య తీసుకోండి అని - బోగస్ సర్టిఫికెట్సు వుంటే వుద్యోగములో నుండి తీసివేయండి అని ఆదేశాలు యిచ్చాము. అన్ని జిల్లాల ఎపాయింటింగు అథారిటీస్ కూడా మేము ఆదేశాలు యిస్తున్నాము క్షుణ్ణంగా వేరిఫై చేయుమని.

9-00 a.m. శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- నల్గొండలో 160 మాత్రమే ఎందుకు చూసారు? అదేవిధంగా మిగిలిన జిల్లాలలో కూడా కొన్ని కేసులలో మాత్రమే ఎందుకు చూసారు? మిగిలినవి చూడకపోవడానికి గల కారణం ఏమిటి?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- పేపర్లలో వచ్చినవి చూసాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- దీనినిబట్టి చాలా బోగస్ సర్టిఫికేట్సు వారు ఉన్నారని తెలుస్తున్నది. అన్నింటినీ పరిశీలించడానికి కావలసిన మెషనరీని క్రియేట్ చేయండి. ఆ విధంగా అన్నింటినీ వెరిఫై చేయించండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ప్రతి జిల్లాలోని అప్పాయింటింగ్ అథారిటీసుకు ఆదేశాలు ఇచ్చాము. గత 10 సంవత్సరాలుగా జరిగిన అప్పాయింటుమెంట్సు గురించి జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్సు ఆఫీసులో కూర్చొని వెరిఫై చేయాలని చెప్పాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- ఆదేశాలు ఏమైనా ఇచ్చారా? ఈ 4 జిల్లాలలో మొత్తం వెరిఫై చేయాలని ఏమైనా ఆదేశాలు ఇచ్చారా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఆదేశాలు ఇమ్మని నేను 10 రోజుల ముందు చెప్పాను. ఆదేశాలు పోయి ఉంటాయి.

శ్రీ పి. వేంకటపతి (సత్తెనపల్లి) :- హిందీ, తెలుగు పండిట్సు విషయంలో కొన్ని వేల బోగస్ సర్టిఫికేట్సు గుంటూరు జిల్లాలో ఉన్నాయి. రికగ్నిషను లేకుండా కొన్ని స్కూల్సు నడుస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడం జరిగింది. ఇది ప్రతిసారి అసెంబ్లీలో చెబుతూ ఉంటే వారికి పరోక్షంగా ప్రోత్సాహం చేసినట్లుగా ఉంది. ప్రభుత్వం సీరియస్‌గా యాక్షను తీసుకొని కొంతమందిని ఇంటికి పంపిస్తే కాని ఎవరూ భయపడటం లేదు. మంత్రిగారి సమాధానంలో అటువంటి భావం ఎక్కడా కనిపించడం లేదు. ఆపద్ధర్మంగా జవాబులు కనిపిస్తున్నాయి. అసలు ఎంక్వయిరీకి వేసే ఆఫీసర్సుకు నిజమైన సర్టిఫికేట్సు ఉన్నాయో లేదో చూడవలసిన అవసరం కూడా ఉంది.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- బోగస్ సర్టిఫికేట్సు కలిగినవారిమీద క్రిమినల్ కేసులు కూడా పెట్టమని ఆదేశించడం జరిగింది. పంజగుట్ట పోలీసు స్టేషనులో ఒక క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది. మొత్తము వెరిఫై చేయించి బోగస్ సర్టిఫికేట్సు మీద కొనసాగుతూ ఉన్నటువంటి వారిని తీసివేయడం జరుగుతుంది. ఈ కేసును సిబిసిఐడి కి అప్పగించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- బోగస్ సర్టిఫికేట్సులో కొంతమంది ఉన్నారని రుజువు అయిందని మంత్రిగారు చెబుతున్నారు. అసలు ఆ బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చిన ఆఫీసర్సు ఎవరు ? వారిపైన మీరు తీసుకున్న చర్యలేమిటి ? ఇంతవరకు మీరు ఎంతమంది మీద చర్య తీసుకున్నారు. ఆ బోగస్ సర్టిఫికేట్సును ఏ ఏజన్సీ ఇచ్చింది ? ఇప్పుడు కనుక్కున్నవారి మీద తీసుకున్న చర్యలేమిటి ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- 8 మందిని ఉద్యోగాల నుంచి తీసివేయడం జరిగింది. ఒకరిమీద క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- ఆ బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చిన ఆఫీసర్సు మీద తీసుకున్న చర్యలేమిటి ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అవి ఇచ్చిన వారెవరో తెలియదు. ఈ వ్యవహారం ఎట్లాగ జరుగుతున్నదో తెలియాలి. ఇది ఒక రాకెట్‌లాగ జరుగుతున్నది. ఎవరైతే ఈ విధంగా సర్టిఫికేట్సు ఇస్తున్నారో వారిని కనుక్కోవాలని ఆదేశాలు ఇచ్చాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు (మెట్టపల్లి) :- టీచరు ట్రెయినింగు సర్టిఫికేట్సు ఒక ప్రింటింగు మెషీన్‌లో ప్రింటు అవుతున్నాయి. వాటిని తీసుకొనివచ్చి విచ్చలవిడిగా ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. కరీంనగర్‌లో 200 మంది టీచర్సును కన్‌సాలిడేటుడ్ పే

మీద రిక్రూట్ చేయడం జరిగింది. ఇవి మొత్తం బోగస్ సర్టిఫికేట్సు అని అధికారులకు, కలెక్టరుకు ఫిర్యాదు చేయడం, విచారణకు ఆదేశించడం జరిగింది. ఎంక్వయిరీ చేస్తున్న సమయంలో అందులోనుంచి 100 మంది టీచర్సును పర్మనెంటు చేస్తున్నారు. డబ్బులు తీసుకొని ఆఫీసర్సు వారితో కుమ్మక్కయి వారిని పర్మనెంటు చేస్తున్నారు. ఎంక్వయిరీ ఎప్పటికి అవుతుందో తెలియదు. అన్ని జిల్లాలలోను ఎంక్వయిరీ చేయించి అసలు ఈ దొంగ సర్టిఫికేట్సు ఎక్కడ ప్రింటు అవుతున్నాయో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు అవి ఎక్కడ ప్రింటు అవుతున్నాయో, వాటిమీద ఎవరి సంతకం ఉందనే విషయాలు ప్రభుత్వం దగ్గరలేవు. గత 2 సంవత్సరాలలో అప్పాయింటు అయిన టీచర్సు యొక్క సర్టిఫికేట్సును వెరిఫై చేయడానికి ఒక స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలని, ఎంక్వయిరీ పూర్తి అయేవరకు వారిని పర్మనెంటు చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- బోగస్ సర్టిఫికేట్సుతో ఉన్నవారు పర్మనెంటు అయినా టెంపరరీ అయినా-వారిని ఉద్యోగాలనుంచి తొలగిస్తాము. అన్ని జిల్లాలలోను జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్సుతో వెరిఫై చేయాలని ఆదేశాలు ఇచ్చాము. బోగస్ సర్టిఫికేట్సు ఉన్నవారినందరిని ఉద్యోగాలనుంచి తొలగించడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :- అభియోగాలు ఉన్నవారి నెవరినీ పర్మనెంటు చేయవద్దని ఆదేశిస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- పర్మనెంటు చేయాలని ఎక్కడా చెప్పలేదు.

శ్రీ ఎమ్. నరసింహులు (ఆలేరు) :- బోగస్ సర్టిఫికేట్సుతో ఉద్యోగాలు సంపాదించడం విచారకరం. అసలు ఈ బోగస్ సర్టిఫికేట్సు ఏ ఇనిస్టిట్యూషను ద్వారా ఇచ్చారు ? నల్గొండ జిల్లాలో 36 మంది బోగస్ సర్టిఫికేట్సుతో ఉన్నారని చెప్పారు. వారిని ఉద్యోగాలనుంచి తొలగించారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- అప్పాయింటింగు అథారిటీకి వారిమీద చర్యలు తీసుకోవాలని - ఉద్యోగాలనుంచి తొలగించాలని ఆదేశాలు ఇచ్చాము.

శ్రీ ఎమ్. ఓంకార్ : ఆపకతపకలు పరిశీలించడానికి అప్పాయింటింగు అథారిటీకి అధికారం ఇచ్చామని అంటున్నారు, ఇప్పటికే వారికి ఎంతో పని భారం ఉండడంవల్ల వారు చేయలేరు. కనుక ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకమైన అధికారిని విచారణ నిమిత్తం వేస్తారా ? దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా ? శ్రీ విద్యాసాగర రావుగారు చెప్పినట్లు విచారణలో ఉన్నటువంటి కేసుల విషయంలో విచారణ తేలేవరకు ప్రమోషను ఇవ్వకుండా అపుతారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- వారు తమ ఆఫీసునుంచి ఒకరిని జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్స్‌కు పంపించి విచారణ చేయాలి. వారి సర్టిఫికేట్సు జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్స్‌కు తీసుకొని వచ్చి వెరిఫై చేయాలి. వారు జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్స్‌కు పోతే వ్యవహారం తేలుతుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- ఒకరిని జాయింటు కమీషనర్ ఆఫ్ స్కూల్స్‌కు పంపించి వెరిఫై చేస్తే సరిపోతుందని మంత్రిగారు అంటున్నారు. అది సరిపోదు. అందు చేత ప్రత్యేకంగా ఒక విచారణాధికారిని నియమించాలని మనవిచేస్తున్నాను.

జవాబు లేదు

శ్రీ సి. హెచ్. విద్యాసాగర రావు :- 100 మంది టీచర్సు ఉంటే వారందరివీ దొంగ సర్టిఫికేట్సనని అంటున్నారు. దానిమీద మీరు విచారణ చేయించాలి. వారిని పర్మనెంటు చేస్తే ఎలాగ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- కొత్తగా అప్పాయింటు అయినవారిని పర్మనెంటు చేయడం లేదు. మొత్తం ఎంక్వయిరీ చేస్తాము. మొత్తం వెరిఫై చేసి బోగస్ సర్టిఫికేట్సు ఉన్నటువంటి వారిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామని చెబుతున్నాను.

**Those who are possessing bogus certificates, they will be removed from service mercilessly. The Government will not go back on this.**

బోగస్ సర్టిఫికేట్సు ఎవరో ప్రింట్ చేసి ఇస్తున్నారు. జాయింటు కమీషనర్ ఆఫీసుకు తీసుకువచ్చి వెరిఫై చేస్తే తెలుస్తాయి. అగ్రికల్చరల్ యూనివర్శిటీ వారు కూడా ఇంటర్ మీడియటు బోర్డుకు వచ్చి వెరిఫయ్ చేసుకొంటున్నారు. ఇవి తొందరగా వెరిఫయ్ చేయిస్తాము.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :- నల్లగొండ సమస్య మీద నాలుగు సంవత్సరాల నుంచి ఈ శాసనసభలో చర్చ జరుగుతున్నది. మేము ఈ సమస్య లేవ నెత్తుతూ వచ్చాము. మంత్రి పది రోజుల క్రింద ఆదేశాలు ఇచ్చాము, కనుక్కొన్నాము అని అంటున్నారు. ఈ బూటకాన్ని కప్పిపుచ్చుకోడానికి ఇలా జరుగుతున్నదని అని పిస్తున్నది. అన్ని అధికారాలు కలిగిన ఒక ప్రత్యేక అధికారిని దీనికి నియమించాలి - ఇప్పటికైనా దానికి పూనుకుంటారా? బోగస్ సంస్థలు నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఆరు కేసుల్లో అయినా ఏమేమిటో ఎంక్వయిరీ చేయిస్తారా? బోగస్ సంస్థల పేర్లు మంత్రికే తెలియవు. ఇది ఒక రాజకీయ ఆశ్రయం ద్వారా జరుగుతున్నదని అనిపిస్తున్నది. దీని గురించి ప్రభుత్వం ఏమన్నా రాజకీయ నిర్ణయం తీసుకుని గట్టిగా వ్యవహరిస్తుందా?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఎవరు సర్టిఫికేట్సు ఇస్తున్నారో తెలుసుకో మని సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చాము. దీనికి రాజకీయాలతో సంబంధం లేదు - ఏమన్నా ఉంటే వారు చెబితే దర్యాప్తు చేయిస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర) :- మంత్రి దీని తీవ్రత అర్ధం చేసు కొన లేదు. అంతా గజం మిథ్య పలాయనం మిథ్య అన్నట్లు ఉంది. దొంగ సర్టిఫికేట్లు తెచ్చుకున్న వారేమో ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు - ఓ చదువు పదవులకు అర్హులైన వారు ఎందరో ఉద్యోగాలు దొరకక అవస్థపడుతున్నారు. మొన్న వ్యవసాయ విశ్వవిద్యా లయంలో నకిలీ ఇంటర్‌మీడియట్ సర్టిఫికేట్సుతో చేరడం చూశాము. ప్రభుత్వం ఇటు వంటివారిని శిక్షించడానికి ఎందుకు తటపటాయిస్తున్నదో అర్ధంకావడం లేదు. దీని తీవ్రత అర్ధం చేసుకోవాలి. ముందు ఏడుగురిని సస్పెండ్ చేశాము అన్నారు. వివరాలు అడిగితే 60 మంది అన్నారు. అందువల్ల ఈ సమస్య తీవ్రత వారు గుర్తించి-దీనిని ఎన్ని రోజుల్లో తేలుస్తారో చెప్పాలి?

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :- అన్ని పోస్టులలో - ఐ ఎ ఎస్ నుంచి ఎటెండర్ వరకు - బలహీనవర్గాలకు కేటాయించిన సీట్లలో ఇలా జరుగుతున్నది. ఇతర కులాలవారు వీరి సౌకర్యాలను దోపిడీ చేస్తున్నారు. ఇది సీరియస్‌గా క్రయిమ్. గత కాంగ్రెసు ప్రభుత్వంలో కూడా ఇలా జరుగుతున్నట్లు అనుమానం వచ్చినప్పుడు విచారణ చేయిస్తామని అన్నారు. ఇది ఒక్క ఈ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించే కాదు. చాలా చోట్ల ఉద్యోగ నియామకాలాలో ఇలా జరుగుతున్నది. నెల్లూరు జిల్లాలో ఒక అంటెండర్ పోస్టు ఎస్.సి.కి వస్తే, దానిలో ఒక క్రిస్టియన్ వచ్చాడని ఆరోపణ ఇస్తే - లీగల్ కంప్లయింట్ ఇవ్వండి అంటున్నారు. ఇప్పటికైనా సరైనా ఏజన్సీతో విచారణ చేయిస్తారా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- జిల్లాలలో దీని కొరకు ఒక మెషినరీ పెడతాము అంటే సరిపోతుంది కదా ?

శ్రీ నాయని నరసింహారెడ్డి : (ముషీరాబాద్) :- మంత్రి ఎవరి పైన అభియో గాలు వచ్చాయో వారి పైన చర్య తీసుకుంటారు - మరి ఆ బోగస్ సర్టిఫికేట్సు ఇచ్చిన సంస్థల విషయం ఏమిటి ? వారి పైన కూడా ఎంక్వయిరీ చేయించాలి కదా ? రెండేళ్ళుగా ఎంక్వయిరీ జరుగుతున్నది అంటే - ఇది మీ టరమ్ అయ్యేవరకు జరుగుతుంది - అప్పుడు కొత్త మంత్రి వస్తే ఏమి చేస్తాడో తెలియదు. అందుకని జిల్లావారీగా స్క్వాడ్స్ పెట్టి - దొంగ సర్టిఫికేట్సు ఇచ్చినవారిని, తీసుకున్నవారిని కూడా పట్టుకుని శిక్షించాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- కొత్త మంత్రి రాదు - ఈ మంత్రి పోతాడేమోనని అనుమానం అవసరం లేదు. అయిదేళ్ళు నేను మంత్రిగానే ఉంటాను.

అనుమానం అవసరం లేదు. బోగస్ సర్టిఫికేట్సు ఏ సంస్థ ద్వారా ఇవ్వడం లేదు. కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మాత్రమే సర్టిఫికేట్సు ఇస్తారు. ఎవరు దొంగ సర్టిఫికేట్సు ప్రింట్ చేసి ఇస్తున్నారు తెలుసుకోమని సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చాము. ఆ విషయం ఎంక్వయిరీలో తెలుసుకున్న తరువాత వారి పై చర్య తీసుకుంటాము. మా రికార్డ్సులో సరిగ్గా ఉన్నాయి. కమీషనర్ ఆఫీసులో ఎప్పుడూ ఇవ్వడం లేదు. జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ కమీషనర్ ఆఫీసులోని ఒరిజినల్ రికార్డ్సులో వెరిఫయ్ చేయించి, దొంగ సర్టిఫికేట్సుతో వచ్చినవారిని నిర్దాక్షిణ్యంగా తీసివేయాలని చెప్పాము. ఇలా ఉద్యోగాలు చేసేవారి మీద చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అది కాదండీ...

MR. SPEAKER :- Already this question has taken twenty minutes. The Hon'ble Minister is very clear.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- జిల్లాకు ఒక మెషినరీ ఏర్పాటు చేయమనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- జిల్లాకు ఒకటి అంటే ఎలా ? ఇక్కడ కమీషనర్ ఆఫీసులోనే ఒరిజినల్ రికార్డ్సు ఉంటాయి. జిల్లాల నుంచి వచ్చి ఈ మూల రిజిస్టర్‌తో వెరిఫయ్ చేసుకోవాలని చెప్పాము.

## YOGA EDUCATION

136—

* 1091-Q.-Sarvasri P. Chandra Sekhar (Mahabubu Nagar) and M. Krishna Reddys (Jadcherla)-Will the Minister for Education be pleased to state :

(a) Whether there is any proposal with the Government to introduce Yoga education in schools and colleges; and

(b) If so, when it will be introduced?

విద్యా శాఖామంత్రి : శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు.

(ఎ) పాఠశాలల్లో ఆసనాలను నేర్పడం తప్ప ఏ ఇతర యోగ విద్యను ప్రవేశపెట్టలేదు. డిగ్రీ కళాశాలల్లోను, జూనియర్ కళాశాలల్లోను యోగ విద్యను ప్రవేశ పెట్టలేదు.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ :- ఇప్పుడు యోగాసనాలను యే పరిస్థితిలో పెడుతున్నారో మంత్రిగారు వివరించినారు. ఆ యోగ యినిస్టిట్యూషన్‌కు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు, లేక డిగ్రీ పొందిన అధికారినో పెట్టడానికి ఆలోచిస్తున్న మాట వాస్తవమేనా ? యోగవిద్యలో నిపుణులయిన వారిని డైరెక్టర్‌గా ఆ సంస్థకు నియమిస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఇది నా దృష్టికి రాలేదు. సభ్యులు నా దృష్టికి తీసుకువస్తే పరిశీలిస్తాను.

డా. ఎస్. చంద్రమౌళి (చీరాల) :- ఆ యోగవిద్యలో వారు ప్రవీణులని చెప్పినప్పుడు వారికి యేదైనా ఆర్థిక సహాయం చేయాలని ఆ జిల్లా కలక్టరుకు ఆదేశాలు యిస్తున్నారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అటువంటి ఆలోచన లేదు.

## IRRIGATION STUDY TEAM

137—

* 829-Q-Sri G. Yadagiri Reddy (Rammanapet)-Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) Whether the Government have appointed "Irrigation Study Team" to conduct a thorough study of the irrigation projects in the State and to find ways and means for the proper utilisation of the whater resources;

(b) if so, the names of the members of the team; and

(c) the terms of reference?

పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ. మంత్రి : శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి

(ఎ) అవునండీ.

(బి) (సి) పరిశీలనాంశాలను నిర్దేశిస్తూ 1985, మే 22వ తేదిన నీటిపారుదలశాఖ ఎం.ఎస్. నెం. 176 జి.ఓ.లో ఉత్తరువులు జారీ అయ్యాయి. ఆ జి.ఓ. ప్రతిని సభాసమక్షంలో వుంచడం జరిగింది.

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Constitution of a Departmental Study Group for the Irrigation Department to aid and advise in Policy/Planning Programme,Review of On-going Programmes of the Department etc .-Orders Issued.

IRRIGATION (IRR.VI. 2) DEPARTMENT

G.O.Ms.No. 176 Dated 22nb May, 1985.

ORDER :

The Government hereby constitute a Departmental Study Group with the following Members for the Department of Irrigation (including Projects wing) to aid and advise in Policy/Planning Programme, review of On going Programmes of the Department etc.

(1) Sri K.E. Krishna murthy,
Minister for Major & Med. Irrgn. ... Chairman.

(2) Sri A. Madhava Reddy, M.L.A. Bhongir. ... Member.

(3) Sri G. Nagi Reddy, M.L.A. Dharmavaram. ... Member.

(4) Sri Yerram Naidu, M.L.A.Harischandrapuram... Member.

(5) Sri C. Subbarayudu, Member, State
Development Bord. ...Expert Member

(6) Secretary to Government, Irrgn. Dept. ... Convener.

2. The following are the terms of reference for the Irrigation Department Study Group:-

(1) To review Periodically the implementation of the On going Major, Medium and Minor Irrgn. Works and suggest measures, including modification of procedures for accelerating the implementation of the various Projects;

(2) To inspect the existing and Ongoing Irrigation Projects and suggest concrete steps for optimisation of the Irrigation Potential;

(3) To review Schemes implemented by the Andhra pradesh State Irrgn. Development Corporation Limited and sugg-

est measures or stepped up realisation of benefits commensurate with the resources made available. The Committee may also recommend criteria for taking up Irrigation works etc. by the Corporation besides suggesting norms for fixing up water rate as also constributions, if any, to be received from the beneficiaries;

(4) To study in detail the problems of tailend ayacut in Projects like Nagarjun Sagar Project, Sriramsagar Project, K.C.Canal, Tungabhadra High Level Canal/Low Level Canal etc. and make specific recommendations, including legislative measures, to provide assured relief;

(5) To Study the allocation of resources as between various ongoing schemes and make such recommendatins as deemed fit for optimisation of creation of Irrigation potential, keeping in view the objectives of regional development;

(6) To consider and recommend measures for mobilisation of additional resources ror speedily implementing the Irrigation Projects;

(7) To suggest steps for effectively deploying the machinery and equipment already available with the Irrigation Department and lay down norms for acquisition of new machinery and equipment;

(8) To consider and suggest steps to speed up formulation of new Projects with a view to maximise the overall utilisation of surface and ground water potenial in the State;

(9) To suggest effective measures for:

(a) recharging ground water; and

(b) to prevent indiscriminate exploitation of ground water.

3. The Study Group shall submit its report to Government. The reports of study group will be riviewed by Chief Minister periodically once in two months.

4. The Study Group shall be a first class Committee for the purpose of drawal of T.A. and D.A.

5. The expenditure shall be debitable to:
"296 Secretariat - Economic Services (10) Secretariat (09) Irrigation Deprtment (030) T.A.".

6. This order issues with the concurrence of Finance and Planning (Fine.Exp.PW) Department vide their U.O.No. 812/432/Exp. PW/85, dated 19th April, 1985.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

T.R.PRASAD,
Secretary to Government.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- మంత్రిగారి జవాబులో, జిల్లాలవారీగా నిర్మాణ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం యేమైనా ప్లాన్ తయారు చేసిందా ? ఆ విధంగా చేస్తే యే యే జిల్లాల్లో ఆ నిర్మాణం చేపడతారు ? వాటి పేర్లు యేమిటి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఈ జి. ఓ. యింతకు ముందు చెప్పినట్లు మే నెలలో యిష్యూ అయింది. దాని తర్వాత మొట్టమొదట కడప, అనంతపురం జిల్లాలను యీ స్టడీ టీమ్ సందర్శించడం జరిగింది. కడప, అనంతపురం జిల్లాలను సందర్శించి నప్పుడు అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో పి ఎ డి ఆర్ వర్క్సు చాలా స్లో జరుగుతున్నందువల్ల అక్కడి అధికారులను కలసి యీ పని స్పీడప్ చేయాలని యినస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. అదేవిధంగా ధర్మవరం కెనాల్స్ గురించి ప్రతి సంవత్సరం కూడా యీ బడ్జెట్టు ఎలొకేషన్ చాలా తక్కువ జరుగుతున్నందువల్ల యీ సంవత్సరం హెచ్ ఎల్ సి స్టేజ్ 2 వర్క్సుకు రూ. 6 కోట్లు కేటాయించడం జరిగింది. దానిలో భాగంగా ధర్మవరం కెనాల్సుకు రూ. 2 కోట్లు యివ్వడం జరిగింది. అదే కాక యీ ధర్మవరం కెనాల్స్ స్పీడప్ కావాలనే ఉద్దేశ్యంతో అక్కడ ఒక డివిజన్‌ను యేర్పాటు చేయడం జరిగింది. ఇవన్నీ అనంతపురం, కడప జిల్లాల్లో కె.సి. కెనాల్ అసిస్టెన్స్ ఆఫ్ 10 టి.ఎం.సి.టు బి డైవర్టెడ్ త్రూ హెచ్.ఎల్.సి. టు పి.ఎ.డి.ఆర్ నుంచి మా ఆఫీసర్స్‌ను కర్ణాటక ప్రభుత్వానికి పంపించి వారితో సంప్రదింపులు జరిపించడం జరిగింది. మెయిన్‌గా యీ ఉద్దేశ్యం యేమిటంటే యీ ధర్మవరం కెనాల్స్‌కు యీ అసిస్టెన్స్, యీ సాగుకు నీరుకు యివ్వగలమనే ఉద్దేశ్యంతో యీ సంప్రదింపులు జరపడం జరిగింది. అదేవిధంగా గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలు 28, 29 తారీఖున వెళ్ళడం జరిగింది. అక్కడ నాగార్జునసాగర్ టైలెండ్ సమస్య గురించి లెజిస్లేటర్స్‌తో, అందరి ప్రసిడెంట్స్‌తో మీటింగులు పెట్టి వారి సూచనలు

తీసుకోవడం జరిగింది. దాని తర్వాత హైదరాబాదులో మీటింగు జరిపి యివి సమీక్షించడం జరిగింది. తర్వాత తెలంగాణా ప్రాంతానికి వెళ్ళాలి. అక్కడకు వెళ్ళిన తర్వాత ఫైనల్ రిపోర్టు గవర్న మెంటుకు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- తెలంగాణా జిల్లాల్లో ప్రభుత్వం యేదైనా ప్లాన్ తయారు చేసిందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ఈ స్టడీ టీమ్ తెలంగాణా జిల్లాలో వెళ్ళలేదు. ఈ అసంబ్లీ మీటింగ్ కాగానే వెంటనే అక్కడకు వెళ్ళి అక్కడ యేదైనా మైనర్ యిరిగేషన్ టాంక్, వేరే యేదైనా ప్రాజక్టు చేపట్టడానికి అవకాశం ఉంటే పరిశీలిస్తుంది.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి : అసంబ్లీ సెషన్‌కు స్టడీకి సంబంధం యేమిటి ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- సభ్యులు అర్థం చేసుకోలేదు అనుకుంటాను. స్టడీ టీమ్ అంటే దీనిలో ఎం.ఎల్.ఏ లు ఉన్నారు. ఎం.ఎల్.ఏ లు ఆ టీముతో కలిసి వెళ్ళడానికి అసంబ్లీ మీటింగ్ టైములో కుదరదు.

శ్రీ ఎస్. విజయరామరాజు : (నగరి) :- ఈ అధ్యయన బృందానికి సాగర్ మెయిన్ కెనాల్స్ పదే పదే గండి పడడానికి గల కారణం వారి దృష్టికి వచ్చిందా ? గుంటూర్ బ్రాంచ్ కెనాల్ వరుసగా 5 సంవత్సరములు నుంచి పదే పదే ఒకే ప్రాంతంలో బ్రీచ్ అవడం, అనెక వందల ఎకరములు నాశనం కావడం వారి దృష్టికి వచ్చిందా ? ఈ బృందం విచారణ అంశాలు యేమైనప్పటికీ గుంటూరు బ్రాంచి కెనాల్ 4 కిలోమీటర్లు సిమెంటు లైనింగ్ సంపూర్ణంగా నాశనం అయిందనేది యీ బృందం దృష్టికి వచ్చిందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు యిచ్చిన స్టేట్‌మెంటు, వారు గుంటూరు మీటింగ్‌కు వచ్చినప్పుడు యీ సూచనలు చేసినారు. ఈ సూచనలు రికార్డు చేయడం జరిగింది. మేము ఫైనల్ రిపోర్టులో యీ లైనింగు కోసం తప్పకుండా ప్రతిపాదనలు చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :- సిమెంటు లైనింగు పోగొట్టమని సూచనలు చేసినారంటారా ? నెను చేసిన సూచనలు యేమిటి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- బ్రీచెస్ యెందుకు జరుగుతున్నాయని, అది జరగకుండా ఉండడానికి లైనింగు చేపట్టడం గురించి సూచనలు చేసినారు. మేము ఆ ప్రతిపాదనలు చేపడుతున్నాము.

శ్రీ పి. వెంకటపతి :- ఆ లైనింగు పోయిందన్న ఆరోపణలు యేమయినాయి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- నాగార్జునసాగర్ రైట్ కెనాల్ అంతటా లైనింగు జరపలేదు. కొంత భాగం మాత్రం లైనింగు జరిపినారు. మిగతా భాగం లైనింగు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి :- చేసిన లైనింగు పోయింది.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- చేసిన లైనింగు పోతే అక్కడ పర్యవేక్షణ జరిపినాము. చూస్తాము. దానికి తగిన చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. విజయరామరాజు :- శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో యీ సహజమైన నీటిపనర్లు అపారంగా ఉన్న మాట వాస్తవమేనా? యీ యిరిగేషన్ స్టడీ టీమ్ అక్కడకు పోయి పరిశీలన జరిపిందా? పరిశీలన జరిపితే వాటికి మల్టీపర్పస్ ప్రాజెక్టు కట్టడానికి చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- సభ్యుల సూచనను తప్పనిసరిగా పరిశీలిస్తాము.

శ్రీ హెచ్.బి. నరసే గౌడ్ :- అధ్యక్షా! అనంతపురం, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపూర్, కదిరి తాలూకాలకు యీ అధ్యయన సంఘం పోయినప్పుడు నీటి పారుదల యిచ్చేదానికి శివరామ కృష్ణయ్య ఒక పథకం రూపొందించినారు. దీనిని పరిశీలన చేసినారా? దానిమీద చర్య తీసుకోవడం జరిగిందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ఇంతకు ముందే చెప్పినాను. అనంతపురం జిల్లాకు యీ అధ్యయన సంఘం వెళ్ళినప్పుడు అక్కడ ఆఫీసర్స్ కూడా చాలా సూచనలు చేసినారు. వాటన్నిటికి మేము యిచ్చే రిపోర్టులు తప్పనిసరిగా సమన్వయం చేసి యీ రిపోర్టును పంపిస్తామని చెబుతున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- ఇరిగేషన్ శాఖ ఒక ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాపితమైన ప్రాజక్టుల నిర్మాణం, వాటి నడక, పొటన్షియాలిటీ తెలుసుకోవడం, విస్తృతం చేయడం మొదలైన కార్యక్రమాలు పరిశీలించడానికి సలహాలు యివ్వడానికి కమిటీలు వేసినాము అన్నారు. ఇటువంటివి సమస్యలన్నీ అన్ని డిపార్టుమెంట్స్‌లోను ఉన్నాయి. ప్రభుత్వానికి యిప్పుడున్నటువంటి యంత్రాంగం ప్రకారం అసెంబ్లీ కమిటీలు ఉన్నాయి. ప్రతి డిపార్టుమెంటుకు శాఖోపశాఖలు ఉన్నాయి. అవి అన్నీ ఉండగా యం.యల్.ఏ. లతో ప్రధానంగా కూడిన కమిటీని వేశారు. ఆ ఆలోచన అన్ని డిపార్టుమెంట్సుకు ప్రవేశ పెడతారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- మిగతా డిపార్టుమెంట్సులో ఉన్నటువంటి అత్యవసర పరిస్థితులకు. ఈ డిపార్టుమెంటులో ఉన్నటువంటి అత్యవసర పరిస్థితులకు చాలా 9-30 a.m.

వ్యత్యాసం ఉంది. సత్వరమే పనులు ఏమేమి తీసుకుంటారో వాటి ఇంప్లిమెంటేషన్స్ ఏమిటో జి.ఓ.లో యిచ్చాము. వేరే డిపార్టుమెంట్సుకో వేయాలా లేదా అనే విషయములో మేము ఆలోచన చేస్తాము.

గౌరవ సభ్యులు :- చిత్తూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషను గురించి ఆలోచించినట్లయితే కొంత భూమి సాగులోనికి వస్తుంది కాబట్టి దాని విషయం పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- గౌరవసభ్యులు లిఫ్ట్ ఇరిగేషను గురించి ప్రస్తావించారు. మా జి.ఓ.లో మూడవ పాయింటులో లిఫ్ట్ ఇరిగేషను గురించి చెప్పాము. అమలు పరుస్తున్నటువంటి పథకాలకు కేటాయించిన నిధులు గురించి, దాని సాధ్యాసాధ్యాలు గురించి, చేపట్టవలసిన పథకాలు యొక్క అవసరాలను, వాటి యిబ్బందులను గురించి పరిశీలించమని చెప్పాము చిత్తూరు జిల్లాలో తప్పనిసరిగా భూమి సాగు గురించి సర్వే చేయించి కావలసిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట్) :- ఇప్పుడు కమిటిని వేశారు. ఇది వరకు దీని విషయంలో కన్‌సల్టెటివ్ కమిటీ ఉంది. ఇది సూపర్‌న్యూమరరీ కమిటీ. మీరు యిచ్చిన జి.ఓ.లో చదివినట్లయితే

"norms for the fixing up water rates also contributes"...

రెండవ దాంట్లో

to study the allocation of resources as between various on-going scheme and make such recommendations as deemed fit

ఈ కమిటీ ఇక్కడ మనం పాసు చేసినటువంటి డిమాండ్సును చేంజ్ చేసి ఎలోకేట్ చేసినటువంటి ఫండ్సును మార్చే పవరు ఆ కమిటీ ఉందా అనే విషయం స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఆన్ గోయింగ్ స్కీమ్సుకు మనం ఇక్కడ ఎలోకేట్ చేసిన ఫండ్స్ చేంజ్ చేసే పవరు ఉందా ? ఉన్నట్లయితే ఆ పవరు వారికి లేకుండా చూసేటట్లు హామీ యిస్తారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ప్రస్తుతం అమలులో ఉన్న పథకాలకు ఏవైనా మోడిఫికేషను కావాలన్నా, లేక ఆ పథకం సత్వరంగా అమలు చేయడానికి తగిన చర్యలు ఏమి తీసుకోవాలనే విషయంలోనే ఆ కమిటీకి పవర్సు ఉన్నాయి. ప్రాజెక్టుస్సు స్పీడ్ అప్ చేయడానికి ఏమి చర్యలు తీసుకోవాలో అంతవరకే ఆ కమిటీ సూచిస్తుంది. మనం ఇక్కడ కేటాయించినటువంటి నిధులను వారు చేంజ్ చేయడానికి వీలు లేదు. యింకా అదనంగా ఆ ప్రాజెక్టుస్సుకు నిధులు కావాలంటే వారు సూచించిన మేరకు రిపోర్టులో పొందు పరుస్తామని తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : (పులివేందుల) :- మీరు అసెంబ్లీ మెంబర్సుతో వేసినటువంటి కమిటీ సూపర్ ఫ్లూయిస్ కమిటీ. ప్రతి డిపార్టుమెంటుకు ఒక కన్సల్టేటివ్ కమిటీ ఉంది. ఇరిగేషను డిపార్టుమెంటుకు కూడా ఒక కన్సల్టేటివ్ కమిటీ ఉంది. ఇరిగేషను విషయములో ఎంత పొటెన్షియల్ ఉందో యింకా అదనంగా ఎంత పొటెన్షియల్ అఫ్ వాడరు తేగలుగుతామో ఒక టెక్నికల్ కమిటీని వేశారు. ఇది ఫిఫ్త్ కమిటీ. ఈ కమిటీ ఏమి చేస్తున్నది? మీరు వేసినటువంటి సూపర్‌ఫ్లూయస్ కమిటీ రెండు జిల్లాలో, మూడు జిల్లాలో పర్యటన చేసి సర్వే చేసినది. ధర్మవరం గురించి టి బి యచ్ యచ్ సి యల్ కు గాను ఆరు కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించారు. పోయిన సంవత్సరము ఆయిదు కోట్ల రూపాయలు కేటాయించారు. దానితో కలిపి ఈ సంవత్సరం ఆరు కోట్ల రూపాయలు కేటాయించారా? లేక ఈ సంవత్సరము విడిగా గత సంవత్సరము అయిదు కోట్ల రూపాయలు కాక, మరల ఆరు కోట్ల రూపాయలు కేటాయించారా?

Mr. Speaker :- Be precise.

Dr. Y.S. Rajasekhara Reddy :- I am precise. This particular Committee is superfluons. It is not doing any thing. What exactly has this Technical Committee which has been already appointed done? Has it submitted its report? If so, is that report going to be placed on the Table of the House?

Sri K.E. Krishnamurthi :- This is not a superfluous body.

అని మొదటగా మనవి చేస్తున్నాను. ప్రాజెక్ట్సు విషయములో ఇరిగేషను ఇంపార్టెన్సును బట్టి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి రిప్రజెంటేషన్సు బట్టి ఇరిగేషను స్టడీ టీమును ఫారము చేయడం జరిగింది. ఈ సంవత్సరము టి బి యచ్ యచ్ సి యల్ కు ఆరు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మే నెలలో ఈ టీము రెండు డిస్ట్రిక్ట్సులో పర్యటించారు. రెండు జిల్లాల గురించి తిరుగుతారు. అప్పుడు ఫైనల్ రిపోర్టు పంపిస్తారు. దీని ఎఫెక్టు ఉన్నదా లేదా, ఇది సూపర్ ఫ్లూయస్ కమిటీ కాదా అవునా అనేది ఆ రిపోర్టు వచ్చిన తరువాత అడిగితే సరియైన సమాధానం యివ్వగలుగుతాము.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- మూడు నాలుగు సంవత్సరముల క్రిందట టెక్నికల్ కమిటీని వేశారు. ఆ కమిటీ ఏదైనా రిపోర్టు యిచ్చిందా? మూడు సంవత్సరాల క్రిందట వేసినటువంటి కమిటీ ఇంకా రిపోర్టు యివ్వకపోతే అది కళ్ళ నీళ్ళు తుడుపు కోసం వేసిన కమిటీయేనా ఆ కమిటీ రిపోర్టు యిచ్చే ఉద్దేశ్యములో ఉందా? ఆ కమిటీ కనుక రిపోర్టు యిచ్చి ఉంటే ఆ కాపీ టేబుల్ మీద పెడతారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, వారు పేపర్లో చదివివుంటారు. ముఖ్య మంత్రి గారికి ఆ రిపోర్టు యివ్వడం జరిగింది. సభ్యులు కళ్ళనీళ్ళు తుడుచుకోసము వేసి నటువంటి కమిటీ అని కన్క్లూజన్‌కు రావడం సమంజసం కాదని చెబుతున్నాను.

Mr. Speaker : Already one hour is over. I am not going to extend the question-hour. You ask a separate question.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- ఈ కమిటీ దాని యొక్క టరమ్సు ఆఫ్ రిఫరెన్సు చూస్తే ఇరిగేషను శాఖకు సంబంధించిన మొత్తం అన్ని విషయాలు చూసేందుకు మీరు పవరు యిచ్చినట్లుగా ఉంది. మీరు ఇరిగేషనుకు సంబంధించి మొత్తం పరిశీలించాలనె విషయంలో ఈ కమిటీలో టెక్నికల్ హాండ్సును గాని, ఒక చీఫ్ ఇంజనీరును గాని, లేదా రిటైర్డ్ చీఫ్ ఇంజనీరును గాని మెంబరుగా వేయలేదు. ఇది ఒక పొలిటికల్ కమిటీగా కనపడుతున్నది. ఇందులో ప్రతిపక్ష సభ్యులు లేరు. ఇందాక వెంకటపతిగారు కాలువ యొక్క లైనింగు పోయింది రెండుసార్లు చేసినా పోయింది దాని విషయములో మీ సమాధాన మేమిటీ అని అడిగితే మీరే చెప్పారు అని అంటున్నారు. టెక్నికల్ హాండ్సు లేకుండా, చీఫ్ ఇంజనీరు లేకుండా ఈ కమిటీ క్వాంటిటీ గురించి గాని, క్వాలిటీ గురించి గాని ఏమి చెప్పగలదు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :- ధర్మవరమునకు సంబంధించి రెండు కోట్ల రూపాయలు కేటాయించారు. ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లా శాసనసభ్యుల సమావేశంలో యాడికి కాలువ తీసుకుంటామన్నారు. కమిటీలో ఎక్స్‌పర్ట్స్ చెప్పండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- గౌరవ సభ్యులు రాఘవరెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానము ఇస్తున్నాను. ప్రభుత్వము ఏర్పాటు చేసిన స్టడి టీమ్‌లో మైనర్ ఇరిగేషను సి.ఇ; ఐ.డి.సి. మేనేజింగ్ డైరెక్టరు, మేజర్ ఇరిగేషను సి.ఇ; ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన సి.ఇ.లు వుంటారు. సభ్యులు ఇంకేమైనా సూచనను చేస్తే, అవి కూడా రికార్డు చేయబడుతున్నాయి. అవి ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తాయి. యాడికి కాలువకు ఈ సంవత్సరము ఎంత కేటాయించారని అడిగారు. హెచ్.ఎల్.సి. (టి.బి.) 6 కోట్ల రూపాయలు కేటాయించాము. దాని బ్రేకప్ ఫిగర్సు ఇపుడు లేవు. తరువాత చెప్తాను. ఎక్స్‌పర్ట్స్ కమిటీలో చల్లా సుబ్బరాయుడు గారిని మెంబరుగా వేశాము. వారు నీటిపారుదల సమస్యలపై కొన్ని అనుభవాలు కలిగినటువంటి వారు. వారు వెనుకబడిన ప్రాంతానికి సంబంధించిన వారు. వారేమైనా సలహాలు కమిటీకి యివ్వగలరనే ఉద్దేశముతో కమిటీలోకి తీసుకోవడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- వారికి అనుభవం వుందని చెప్పారు. అనుభవం అంటే ఏమిటి?

(ఇంటరప్షన్స్)

Dr. Y.S. Rajasekhara Reddy : It is politically motivated......

తెలుగుదేశం సభ్యులకే ఉద్దేశించబడిన కమిటీగా కనబడుతున్నది.

(ఇంటప్షషన్స్)

మిష్టర్ స్పీకర్ : సభ్యులు సహకరించాలి. కూర్చోండి, దయచేసి

శ్రీ నాయని నరసింహారెడ్డి : రాఘవ రెడ్డిగారు వేసిన ప్రశ్న సబబుగా వుంది. ఆ కమిటీలో టెక్నికల్ పర్సన్స్ ఎవరూ లేరు. ప్రతిపక్షాల వైపు నుండి సభ్యులను ఎవరినీ తీసుకోరా? మా పార్టీ, మిగతా పార్టీసభ్యుల సలహాలు తీసుకోరా? మీ పార్టీ సభ్యులకొరకే ఆ కమిటీ వుద్దేశించబడిందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇంతకు ముందే మనవి చేశాను. ఇర్రిగేషన్‌లోని ప్రాబ్లమ్స్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రతి ప్రాంతానికి సంబంధించిన వారిని సభ్యులుగా తీసుకొన్నాము. ఇది మా ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయం. ఈ స్టడీ టీమ్‌నకు ఒక సంవత్సరముపాటు సమయం ఇస్తే, అపుడు సాధించిన ఫలితాలను తెలియజేయడానికి వీలు ఏర్పడుతుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి : మిగాతా పార్టీల వారిని తీసుకోరా? దానిని గురించి చెప్పాలి.

Mr. Speaker : (Looking to the Minister) Is there any propos a to reconstitute the Committee ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : ప్రస్తుతం అటువంటి ఆలోచన ఏమి లేదు. వారి సూచనను మేము పరిశీలన చేస్తాము.

(ఇంటరప్షన్స్)

Sri K. Prabhakara Rao : The Committee itself is a hoax, Sir.

(Interruption s)

Mr. Speaker : Unless you cooperate, how can business be conducted ?

గౌరవ సభ్యుడు : అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు ప్రతిసారి అభ్యంతరము చెబుతున్నారు. వారు మర్యాద నేర్చుకోవాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నరసింహారెడ్డి : నేను అబ్జెక్షన్ చేస్తున్నాను. ఇది సీరియస్. తోటి శాసనసభ్యుడు "మర్యాద నేర్చుకోండి" అని మమ్ముల్ను అంటున్నారు. ఇది సబబు కాదు. వారు అధికార పక్ష సభ్యులుగా....

డా॥ ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) : 10 టి.ఎం.సి. వాటరును అనంతపురం జిల్లాకు ఇస్తామని అంటున్నారు. బాగానే వుంది. అటువంట సహాయాన్ని యిమ్మని అందరమూ అడుగుతున్నాము. కె.సి. కెనాల్‌కు ఏవిధంగా సబ్‌స్టిట్యూట్ చేస్తారు. కర్నాటక ప్రభుత్వముతో చర్చలు జరుపుతామని అన్నారు. అవి ఏ దశలో వున్నాయి?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి : రాయలసీమ వెనుకబడిన ప్రాంతము కాబట్టి సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఇది నీటి పారుదలకు సంబంధించిన ప్రశ్న. స్టడీ టీమ్‌లో ఎక్స్‌పర్టు ఎవరూ లేరు. తెలుగుదేశం సభ్యులే వున్నారు. కనుక మరల రివ్యూచేసి, ఆల్ పార్టీల నుండి సభ్యులను తీసుకొంటారా?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : మంత్రిగారు అనుభవం నాలెడ్జి వున్న వారిని సభ్యులుగా వేశామన్నారు జీవనదులైన కృష్ణా, గోదావరి ప్రాంతాలనుండి ఎవరినైనా సభ్యులుగా వేశారా? చల్లా సుబ్బారాయుడుగారిని అనుభవం వుంది కాబట్టి వేశామన్నారు. వారి ఎక్స్‌పర్టు నాలెడ్జి ఏమి? నాకు తెలిసినంత వరకు వారు 1967లో మునిసిపల్ మినిస్టరుగా వ్యవహరించారు. ఇర్రిగేషన్ విషయంలో వారికి ఎక్స్‌పర్టైయిజ్ వుందని అనుకోను. ఒకే పార్టీ బేసిస్ కాకుండా ప్రతిపక్షాల మెంబర్లకు కూడా అవకాశాలు కల్పిస్తారా?

(ఇంటరప్షన్స్)

Sir, I am on my legs. What I said was that it should not be an exercise in futility. I have asked what is the expertise that Mr. Subbarayudu poss-esses. To my knowledge he was only ex-Minister for Municipalities. It is a specific question and let the Minister answer.

కృష్ణా, గోదావరి ప్రాంతాలకు సంబంధించిన సభ్యులకు ఆ కమిటీలో అవకాశము కల్పిస్తారా?

The convention of the House is when a Member asks, the Minister should reply.

Sri K. E. Krishnamurthi : When a Member asks, a question the Minister has to reply. I do agree. But when so many Members are putting questions to me, whom should I reply?

(Interruptions)

వారు స్పెసిఫిక్ ప్రశ్న వేశారు. ప్రతిపక్ష సభ్యులు లేకుండా కమిటీని ఫారం చేశారని అన్నారు. మిగతా మెంబర్లను కలుపుకోడానికి తిరిగి ఆలోచిస్తారా అని ప్రశ్నించారు. కన్సల్టేటివ్ కమిటీలో ప్రతిపక్ష సభ్యులున్నారు. ఇప్పటి వరకు వేసిన సభ్యులు కాకుండా, వారు చేసిన సూచనలను పరిశీలన చేస్తాను. చల్లా సుబ్బరాయుడు గారిని ఏవిధంగా తీసుకొన్నారని అడిగారు. రాయలసీమ ప్రాంతానికి, వెనుకబడిన జిల్లాకు చెందినవారు. ఇర్రిగేషన్ సమస్యలపై వారికి కొంత అనుభవం వుంది. కొన్ని పుస్తకాలు కూడా వారు వ్రాశారు. వీటినన్నిటిని దృష్టిలో పెట్టుకొని వారిని కమిటీలో మెంబరుగా చేర్చుకొన్నామని తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) : మంత్రిగారు చెబుతూ ప్రతిపక్షలతో.......

(ఇంటరప్షన్స్)

ప్రతిపక్ష సభ్యులు కన్సల్టేటివ్ కమిటీలో ఉన్నారుఅని మంత్రిగారు అంటున్నప్పుడు అసలు ఈ కమిటి ఎందుకు కన్సల్టేటివ్ కమిటి ఉన్నప్పుడు? దీనివల్ల అనవసరమైన అనుమానాలు వస్తున్నాయి రాజకీయంగా ఈ కమిటీని ఉపయోగించుకునేందుకు వేశారు అని. ఇప్పుడున్న మెంబర్స్ విచారించి రిపోర్టు ఇవ్వగలిగినవారా? వీరు నీటి పారుదల వనరులను గురించి ఏ విధంగా రిపోర్టు ఇస్తారు? వీరికి టెక్నికల్ నాలెడ్జి ఉన్నదా? కాబట్టి దీనినైనా రద్దు చేయాలి. కన్సల్టేటివ్ కమిటిని అయినా రద్దుచేయండి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు 10 టి.ఎం.సి. వాటరును గురించి అడిగారు. దానిని మళ్ళీ ఎట్లా సబ్‌స్టిట్యూట్ చేస్తారు అని అడిగారు. శ్రీశైలము ప్రాజక్టునుంచి ఆ పది టి.ఎం.సిల వాటరుని డైవర్టు చేయడానికి మేము

ప్రయత్నం చేస్తాము. ఇప్పటికి రెండుసార్లు మా అఫీసర్సుపోయి కర్నాటక ఆఫిస ర్సుతో చర్చలు జరిపారు. మూడవసారి డిస్కషన్స్ కొరకు వారు ఇక్కడికి వస్తారు. ఈ కమిటీలో ప్రతిపక్ష సభ్యులు లేరు అని గౌరవ సభ్యులు చేసిన సూచనలను తీసు కుని ప్రతిపక్ష సభ్యులను ఇందులో చేర్చడానికి ప్రయత్నం చేస్తాను అని చెప్పాను. అంతకుమించి నేను ఏడ్ చేసేది ఏమీలేదు.

శ్రీ ఎ. నరేంద్ర : రెండు కమిటీలు ఎందుకు?

మిస్టర్ స్పీకర్ : అది అవసరం అనుకుని ప్రభుత్వం వేసింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : ఇది అపూర్వమైనటువంటి చర్య. శాసన సభ్యులతో కూడినటువంటి ఒక పెర్మనెంట్ కమిటీని వేయడం ఇదే మొదటిసారి. తాత్కాలికమైన సమస్యల పైన మనం హవుస్ కమిటీలు వేయవచ్చు. అది వేరే విషయం. మనకు ఎస్టిమేట్స్ కమిటీ ఇతర కమిటీలు కన్సల్టేటివ్ కమిటీలు ఇచ్చి అన్నీ ఉండగా మరల తెలుగుదేశం సభ్యులతోనే కూడిన కమిటీని వేయడం ఇది అవసరమని నేను అనుకోవడం లేదు. అట్లా అనుకుంటే ఒక ఇర్రిగేషను మీదనే అని ఏమిటి? ఇంకా అనేక సమస్యలు ఎడ్యుకేషను. ట్రాన్సుపోర్టు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. వాటి పైన కూడా వేయాలి కదా? ఇది చాల పెద్ద పోలసీ అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇది కేవలము డిపార్టుమెంటు స్టడీ కమిటి. ఇది లెజిస్లేచరు కమిటి కాదు. ఇర్రిగేషను ప్రోబ్లెమ్స్ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ కమిటీ ఫారమ్ చేశాము. గౌరవ సభ్యులు ఏమైనా సూచనలుచేస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) : స్టడీ కమిటి పరిశీలించింది అని అన్నారు. కర్నూలు జిల్లాలో రాజోలిబండ తరువాత గాజులదిన్నె ప్రోజెక్టులను ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. వాటిని ఈ స్టడీ కమిటి స్టడీ చేసిందా? ఏమి సల హాలు ఇచ్చింది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : సభ్యులు చేసిన సూచనను కూడ పరిశీలన చేస్తాను. రాజోలిబండ కుడి కాలువను గురించి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరి గింది. కమిటీ వారు చూసి డేటా అంతా తమకు ఇవ్వమని అడిగారు. కర్నాటక

ప్రభుత్వం నుంచి కంప్లీటు డేటా సంపాదించిన తరువాత వారికి ఇవ్వడం ఆ తరువాత ఇన్వెస్టిగేషను చెయ్యడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : రాయలసీమ, నీళ్ళు ఈ సమస్య చూడడానికి ఆల్ పార్టీ కమిటీ ఉన్నది. కన్సల్టేటివ్ కమిటీ ఉంది. ఇవి అన్నీ ఉండగా ఎటువంటి నిపుణులు ఇందులో లేకుండా ఈ కమిటీ ఎందుకు? ఇతరులు ఎవరూ లేకుండా తమ పార్టీ వారికే రైటు ఉన్నది అని చెప్పుకునే పద్ధతిలో ఉంది, ఇది పొలిటికల్ రిహేబిలిటేషన్ ఈ పద్ధతికి నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇది లెజిస్లేచరు కమిటీ కాదు. దీనిని మేము తీసివేయ బోవడం లేదు.

## SALE OF TEMPLE LANDS

138—

*1138-Q.—Sri K. Adenna (Santhanuthlapadu) : Will the Minister fcr Endowments and Housing be pleased to state :

Whether there is any propasal before the Government to sell temple lands in our State to get reasonable amounts than the present lease amount ?

దేవాదాయ మరియు గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) : ప్రస్తుతానికి లేదండి.

## ENTRY TAX ON GOODS

139—

*1134-Q.-Sarvasri Yeera Narayana Swami (Tadepalligudem), Alladi P. Raj Kumar (Secundrabad) and G. Butchaiah Chowdary (Rajahmundry) : Will the Minister for Commercial Taxes be pleased to state :

a) whether there is any proposal to levy Entry tax on goods coming from other States to our State;

b) if so, whether the proposal has been approved by the Central Government; and

c) the expected revenue from this Entry Tax ?

MINISTER FOR COMMERCIAL TAXES

Sri P. Asoka Gajapathi Raju :

a) Yes Sir.

b) The proposal is pending clearance from Government of India.

c) About Rupees fifteen crores per annum.

ARRACK IN POLYTHENE BAGS

140—

*978-Q.-Sri Ch. Vidyasagar Rao : Will the Minister for Excise be pleased to state :

a) whether the Government is proposing to sell the arrack in polythene bags (like milk) by running arrack shops departmentally instead of auction and storing them at Mandal head quarters enabling the vendor to sell them on commission basis at prices fixed by Government;

b) if so, the time by which this system is going to be introduced; and

c) if not, the reasons therefor ?

ఆబ్కారి శాఖామంత్రి : శ్రీ ఎం. పద్మనాభం

లేదండి.

ఈ ప్రశ్నకు తావులేదు.

1-10-84 నుండి అమలులోకివచ్చే 1985-86 సంవత్సరపు ఆబ్కారీ విధానం సారాయి దుకాణాలను గ్రామం వారీగా వేలం వేసేందుకు వీలు కల్పిస్తున్నది ఆ విధానాన్ని కొన్ని మార్పులతో ప్రభుత్వం ఇదివరకే ఆమోదించింది. సారాయి సరఫరా చేసేందుకు ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతినే కొనసాగించాలని కూడా నిర్ణయించడమయింది. అందుచేత ఎట్టి మార్పులను ప్రవేశపెట్టే అవకాశం లేదు.

## FURNITURE TO RESIDENTIAL SCHOOL AT MALLAPUR

71—

*220—Q. — Sarvasri V. Jayapal (Parkal) and N. Indrasena Reddy : Will the Minister for Education be pleased to State :

(a) the cost of the furniture supplied to the residential School at Mallapur, Karimnagar District during 1983-84 and 1984-85 ;

(b) whether such furniture was supplied as per the specifications; and

(c) whether it is a fact that the sub-standard quality of furniture was supplied ?

సాంఘిక సంక్షేమశాఖా మంత్రి : శ్రీమతి కె. ప్రతిభా భారతి.

1983-84 రూ. 4,000/-

1984-85 రూ. 1,23,000/-

అవునండి.

లేదండి.

శ్రీ వి. జయపాల్ : కరీంనగర్ జిల్లాలోని రెసిడెన్సియల్ పాఠశాల హాస్టల్‌లో కుర్చీలకు అమెరికా కుర్చీలు అని పేరుపెట్టి ఒక్కొక్క కుర్చీకి 230 రూపాయలు ఖర్చుపెట్టి కొన్నారు. మొత్తం రూ. 24,069/- రూపాయలు కుర్చీలకోసం ఖర్చుపెట్టారు, అదే విధంగా 5వ తరగతి నుంచి 10వ తరగతివరకు చెందిన విద్యార్థులు నాలుగు అడుగుల ఏత్తుఉంటారని వారికోసం ఆ సైజ్ మంచాలు వంద కొన్నారు అవి సరిపోవని తరువాత మరొక వంద మంచాలు కొన్నారు. ఆ మంచాలు అక్కడ లేవు. ఆ పాఠశాలకు చుట్టూ గోడలు లేవు. ఇక ఆటవస్తువుల కొనుగోలు పేరుమీద ఐదువేల రూపాయలు ఖర్చు పెట్టారు. దుప్పట్లు మొదలైన వాటి కొనుగోలుకు పది వేల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే ఈ వస్తువులన్ని ఆ పాఠశాలకు రాలేదని మాకు తెలిసింది. ఇది ఎంతవరకు వాస్తవం? 10.00 a.m

శ్రీమతి కె. ప్రతిభాభారతి; అధ్యక్షా, రెసిడెన్సియల్ స్కూల్‌కోసం 1983-84వ సంవత్సరములో ఐరన్ ఫోల్డింగ్ టేబుల్స్ ఒక్కొక్క దానికి 115 రూ.లు ఖర్చు పెట్టి మొత్తం 1150 రూపాయలతో 10 టేబుల్స్ కొనడం జరిగింది. అట్లాగే

ఒక్కొక్క దానికి 190 రూపాయల ఖరీదుతో మొత్తం 2,850 రూపాయలు ఖర్చు పెట్టి 1983-84 లో 15 చైర్స్ కొనడం జరిగింది. అలాగే 1984-85 లో కూడా మంచాలు కొనడం జరిగింది. ఒక్కొక్క దానికి 370 రూపాయలు ఖర్చుపెట్టి మొత్తం 37 వేల రూపాయలతో వంద మంచాలు కొనడం జరిగింది. అదే విధంగా ఒక్కొక్కటి 395 రూపాయల ఖరీదుతో 50 మంచాలు కొనడానికి 19,850 రూపాయలు వెచ్చించడం జరిగింది. మళ్ళీ 50 మంచాలను ఒక్కొక్కటి 119 రూపాయల ఖరీదుతో 20,950 రూపాయలు ఖర్చుపెట్టి కొనడం జరిగింది. అట్లాగే అమెరికన్ చైర్స్‌కోసం ఒక్కొక్క దానికి 226 రూపాయల చొప్పున మొత్తం 46,200 రూపాయలు ఖర్చుపెట్టి 200 చైర్స్ కొనడం జరిగింది. అవసరమైనవి కొనుగోలు చేయడానికి జిల్లాలలో జిల్లా కలెక్టరు చైర్మన్‌గా పర్చేసింగ్ కమిటి వుంటుంది. ఆ పర్చేసింగ్ కమిటీ ద్వారా కావలసినవి కొనుగోలు చేయడం జరుగుతుంది. పర్చేసింగ్ కమిటీకి జాయింట్ కలెక్టరు వైస్ చైర్మన్‌గా ఉంటాడు. అందులో డి.డి.ఓ. డిస్ట్రిక్టు కో అపరేటివ్ ఆఫీసరు డి.ఇ.ఓ డిప్యూటీ డైరెక్టర్, ఇండస్ట్రీస్, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ మొదలైనవారు మెంబర్స్‌గా ఉంటారు. పర్చేసింగ్ కమిటీ అప్రూవ్ చేసాకే ఆర్టికల్స్ కొనుగోలు చేయడం జరుగుతుంది. కలెక్టర్ చైర్మన్‌గావున్న పర్చేసింగ్ కమిటీ. కమిటీ అప్రూవ్ చేసిన తరువాత టెండర్స్ కాన్ఫర్‌చేసి ఆర్టికల్స్ కొనడం జరుగుతుంది. అయితే అప్పటికి ఫ్రాడ్ జరిగిందని గౌరవ సభ్యులు భావిస్తే డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌ను పంపి ఎంక్వయిరీ చేయించి ఫ్రాడ్ జరిగిందని తెలిస్తే తప్పక తగిన చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : ఈ కమిటి కేవలం అప్రూవ్ చేయడానికేగాని తరువాత ఎన్ని వస్తువులు కొన్నారు, ఏ క్వాలిటీవి కొన్నారు, ఏరకంగా రిసీవ్ చేసు కొన్నారు మొదలైన అంశాలు కమిటీ చూడదు. ఇప్పుడు కొన్న మంచాలు పిల్లల పొడుగుకు సరిపోవు, వారు కాళ్ళు ముడుచుకొని పడుకోవాలి. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ఇక అక్కడ వాస్తవంగా ఎంత మంది పిల్లలు ఉన్నారు, రికార్డ్సులో ఎంత మంది ఉన్నారని చూపించారు ? ఇక ఈ స్కూల్ ఆడ పిల్లల స్కూల్ అయినా దానికి కాంపౌండు వాల్ కానీ, గంటగానీ లేని విషయం వాస్తవమేనా ? ఇక టెండర్సు పిలిచి వస్తువులు కొనుగోలు చేసారన్నారు కదా. టెండర్స్ పిలిచేటప్పుడు ఏ పత్రికలో ప్రకటన చేసారు ? యిక ఫలానా వస్తువులు యిన్ని కావాలి, ఫలానా క్వాలిటీవి కావాలనే విషయాలు టెండరులోలేని విషయం వాస్తవమేనా? ఇక ఆటవస్తువులకు సంబంధించి ఒకకంపెనీనుంచి వచ్చిన టెండర్స్ పేగ్‌టెండర్స్ అనే విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : అక్కడ ఫ్రాడ్ జరిగిందని గౌరవ సభ్యులకు అనుమానం కలిగితే సోషల్ వెల్ఫేర్ డైరక్టరును ఎంక్వయిరీకి పంపిస్తానని చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అనుమానం రావడం ఏమిటి ? సబ్‌స్టాండర్డు మెటీరియల్ సప్లయి చేసారని పేపరులో తాటి కాయలంత అక్షరాలతో వచ్చింది, వస్తువుల బొమ్మలు కూడా వేసారు, అలాంటప్పుడు మమ్మల్ని రైటింగ్‌లో ఇవ్వమంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ (శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి గారిని ఉద్దేశించి) : ఆ వివరాలు మంత్రిగారికి చూపించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : ప్రశ్న వేస్తే మిషనరీని గేరప్ చేసి సరైన సమాచారం తెప్పిస్తారనే ఉద్దేశంతో ప్రశ్న వేయడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు : ఇది పేపరులో వచ్చింది, చాలా మంది దృష్టికి వచ్చింది. అక్కడ వున్న ఎం.ఎల్.ఏ.లము కూడా వెళ్ళి చూడడం జరిగింది. అందువల్ల మంత్రిగారు ఎంక్వయిరీ చేయించాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి : తప్పకుండా సోషల్ వెల్ఫేర్ డైరెక్టరుతో ఎంక్వయిరీ చేయిస్తాను. ఆ వివరాలు పంపించండి.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిగారు ఈ వార్తకు సంబంధించిన పేపరు కటింగును మంత్రిగారికి పంపించారు).

## AMENITIES AT TOURIST CENTRES

80—

*273— Q.— Sarvasri V. Rambhupal Choudary, P. Chandra Sekhar (Mahaboobnagar) and Gangineni Venkateshwara Rao (Vinukonda) : Will the Minister for Social Welfare & Tourism be pleased to State :

(a) whether the Government are aware of the inadequate facilities and lack of amenities at tourist centres in the State like Horsely hills, Araku valley, Nagarjunasagar and Srisailam ; and

(b) if so, the action proposed to be taken by the Government to improve the amenities?

సాంఘిక సంక్షేమం, పర్యటన శాఖామంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) : హార్స్లిహిల్స్, నాగార్జునసాగరు, శ్రీశైలం దర్శించే పర్యాటకులకు వసతి, భోజన సౌకర్యాలు లభ్యంగా ఉన్నాయి. అరకులోయలో వసతి సౌకర్యం లభ్యంగా వుంది.

పర్యాటకుల సౌకర్యాలను మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : హార్స్లీహిల్స్లో త్రాగునీటి కొరత చాలా తీవ్రంగా ఉందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఇక శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ మధ్య నడపడానికి జరియాబోట్ వుంది. అది ఇప్పుడు ఆపరేషన్లో ఉందా? అసలు రాష్ట్రంలో టూరిజంను డెవలప్ చేయడానికి ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించింది? ఏ విధంగా శ్రద్ధ తీసుకొంటోందో మంత్రిగారు చెపితే బాగుంటుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి : త్రాగునీటి కొరత విషయం నా దృష్టికి రాలేదు. ఇక బోట్ గురించి అడిగారు. ప్రస్తుతం అది రిపేరులో ఉంది, నాగార్జున సాగర్ను ప్రపంచ బౌద్ధ క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు అక్కడ ఒక జింకలపార్కు-ఉద్యానవనం మొదలైనవి ఏర్పాటు చేయడానికి 1985-86 వ సంవత్సరంలో 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం టూరిస్టు బంగ్లాస్ అభివృద్ధి చేసేందుకు 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నాగార్జున సాగర్లో రెస్టారెంటును అభివృద్ధి చేసేందుకు 2 లక్షల రూపాయలు, హార్స్లీ హిల్స్ టూరిస్టు బంగ్లాస్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు, ఇతర టూరిస్టు బంగ్లాస్ అభివృద్ధికి 7 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : హార్స్లీహిల్స్లో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉందన్న విషయం మంత్రిగారికి తెలియకపోవడం శోచనీయం. అక్కడ త్రాగునీటి కొరతను తీర్చడానికి ఇప్పటికైనా ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటుందా? ఇక జరియా బోటు రిపేరులో ఉందన్నారు. రిపేరు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఈ బోటు అసలు ఒక్కసారైనా నాగార్జునసాగర్-శ్రీశైలం మధ్య ప్రయాణం చేసిందా? ఇక టూరిజంను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు ఏమి తీసుకొంది?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : టూరిస్టు డిపార్టుమెంటుకు సంబంధించి ఎక్కువ బడ్జెట్ కేటాయించడం జరిగింది. ఇక త్రాగునీటి కొరత ఉన్న విషయం మీ దృష్టికి వచ్చిందా అంటే రాలేదని మనవి చేసాను. ఇందులో శోచించవలసింది దేమీ లేదు. ఇక జరియా బోటు శ్రీశైలం వరకు వెళ్ళడం జరిగింది. తరువాత కొంత ప్రాబ్లమ్‌వచ్చి రిపేరులో వుంది. సాధ్యమైనంత త్వరలో రిపేరు చేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : అరకులోయ గురించి మంత్రిగారు చెప్పలేదు అరకులోయను ఎ విధంగా డెవలప్ చేస్తారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : అరకు వాలీలో టూరిస్టు బంగ్లాలను రిపేర్ చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా టూరిస్టు బంగ్లాల అభివృద్ధి కొరకు ఏడు లక్షల రూపాయలు మంజూరు చేసామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి : బంగ్లాలు రిపేర్ చేసినంత మాత్రాన సరిపో తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : ఇంకా ఏమి కావాలో స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడిగితే బాగుంటుంది. ఇక టూరిజం అభివృద్ధి కొరకు గౌరవ సభ్యులు ఏమైనా సూచనలుచేస్తే తప్పకుండా పరిశీలిస్తాం.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : కర్నూలు జిల్లాలో రకరకాల గుహలుఉన్నట్లు పత్రికలలో చూస్తున్నాము. కాబట్టి అక్కడ కర్నూలుజిల్లా బెల్‌హాంలో ఏమైనా టూరిస్టు సెంటరును ఏర్పాటుచేసి దానిని టూరిస్టు సెంటరుగా అభివృద్ధి చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న అసలు ప్రశ్నకు సంబంధంలేదు కాబట్టి వేరే ప్రశ్నవేస్తే ఇన్‌ఫర్‌మేషన్ యిస్తాను.

Sri K. Vidyasagar Rao (Chintalapudi) : In Nagarjunasagar, the Irrigation Department had taken up Rs. 10 lakh works to develop a Tourist Centre there. But they have not completed the works. Since Irrigation Department has neglected the centre, will the Tourist Department take up the works and turn it into an attractive Tourist Centre on the lines of K. R. Sagar, with the help of Horticulture Department?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : ప్రస్తుతానికి అటువంటి ఆలోచన ఏమీలేదు. అయినా సభ్యులు అడిగిన విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : విశాఖపట్నంను టూరిస్టు సెంటరుగా అభివృద్ధి చేస్తారా? ఏందుకంటే అక్కడ టూరిస్టు సెంటరుగా అభివృద్ధి చేయడానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గవర్నమెంటు ఏర్పాటుచేయడంలేదు కాబట్టి విశాఖపట్నం టూరిస్టు సెంటరుగా అభివృద్ధి కావడంలేదు. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు సాంఘిక సంక్షేమ టూరిజం శాఖామాత్యులు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : గౌరవ సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాచారం అందజేస్తాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి : ఇపుడు యీ టూరిస్టు డిపార్టుమెంటువారు యీ మినిస్టరుగారు టూరిస్టు మినిస్టరుగా వచ్చిన తరువాత కంప్లీట్‌గా టూరిస్టు సెంటర్లను నెగ్లట్ చేస్తున్నారు. ఎందుకంటే టూరిస్టు డిపార్టుమెంటుకు ఎరాటు చేసిన మొత్తం అంతా డిపార్టుమెంటులో పనిచేసే స్టాఫ్ జీతాలకు సరిపోతున్నది. కాబట్టి అసలు టూరిస్టు డిపార్టుమెంటు క్రింద ఎంత డబ్బు కేటాయింపబడింది? అందులో స్టాఫ్ జీతాలకు ఎంత? డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌కు ఎంతడబ్బు కేటాయించారో మంత్రి గారు చెబుతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : లేదండి టూరిస్టు సెంటర్సును అభివృద్ధి చేయడంలో అశ్రద్ధ ఏమీ చేయడంలేదు. అశ్రద్ధ చేస్తున్నారని గౌరవ సభ్యులు చెప్పే మాటలు సత్యదూరమైనవి. ఈ సంవత్సరం బడ్జటులో అభివృద్ధి కార్యక్రమాలకు కూడా డబ్బు కేటాయించడం జరిగింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి : ప్రత్యేకంగా టూరిజం క్రింద జీతాలకు ఎంత కేటాయించారు? అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత డబ్బు కేటాయించారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : ప్రస్తుతానికి ఆ ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు. వేరొక ప్రశ్న వేస్తే సమాచారం అందజేస్తాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి : నాకు తెలిసినంతమటుకు టూరిజం డిపార్టుమెంటుకు ఎలాటు చేసిన డబ్బు స్టాఫ్ జీతాలకు మాత్రమే సరిపోతున్నది. డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌కు అసలు డబ్బులేదు.

( జవాబు లేదు )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నాగార్జునసాగర్‌ను టూరిస్టు సెంటరుగా అభివృద్ధి చేయడానికి 2,000 ఎకరాలు తీసుకున్నారు. దానికి ఏమైనా డబ్బు కేటాయించారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : గవురవ సభ్యులు వేరే ప్రశ్న వేస్తే ఇన్‌ఫర్‌మేషన్ అందజేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : స్పెసిఫిక్‌గా క్వెశ్చన్‌లో ఉన్నది. నాగార్జున సాగర్ విషయం అడిగితే వేరేప్రశ్న వేయమంటారేమిటి: మంత్రులు పూర్తి ఇన్‌ఫర్‌మేషన్‌తో సభకు రావాలి కదా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి: ప్రస్తుతానికి అటువంటి ఆలోచన ఏమీలేదని పరిశీలించడం జరుగుతుందని నేను సమాధానం యిదివరలోనే చెప్పాను.

శ్రీ పి. వెంకటపతి: చరిత్రాత్మకమైన కొండవీడు జిల్లాను టూరిస్టు సెంటరుగా, యాత్రా స్థలంగా అభివృద్ధి చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : నాగార్జునసాగార్ గురించి అడిగిన ప్రశ్నలో కొండవీటి జిల్లా గురించి ప్రశ్నిస్తే ఏమి సమాచారం యివ్వగలను? వేరే ప్రశ్న వేస్తే సమాచారం అందచేస్తాను.

శ్రీ సి. నర్సి రెడ్డి (మక్తల్): నాగార్జునసాగర్‌ను టూరిస్టు సెంటరుగా మార్చడానికి గాను ప్రభుత్వం ఏ విధమైన ఫెసిలిటీలు అక్కడ ఏర్పాటు చేయడం లేదు. అక్కడ డీప్ కట్స్ చాలా ఉన్నాయి. ప్రయాణం చేసేటప్పుడు మేము చాలా యిబ్బందిపడుతూ వచ్చాము. హైదరాబాదుకు వచ్చేసరికి మాకు చాలా ఆరోగ్యం పాడయింది. ఇటువంటి పరిస్థితులలో ప్రపంచ దేశాల నుంచి వచ్చే టూరిస్టులు చాలా నిరుత్సాహపడతారు. కాబట్టి రోడ్లు అన్ని విధాలా ఇంపూృవ్ చేయిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి: నేను యింతకుముందే తెలియజేసాను. అయినా యిప్పుడు నాకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ తెలియజేస్తున్నాను. డెవలప్‌మెంటుకు 3 లక్షలు యివ్వడం జరిగింది. 1985-86 సంవత్సరంలో 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం కూడా జరిగింది.

శ్రీ సి. నర్సి రెడ్డి : డబ్బు మంజూరు చేసారు కాని, ఫెసిలిటీలు ఏమీ అక్కడ లేవు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అసలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమీ యివ్వకపోతే నాగార్జున సెంటరే కాకుండా ఏ టూరిస్టు సెంటరు. అయినా అభివృద్ధి చెందదు. నాగార్జునసాగర్ టూరిస్టు సెంటరును ఏ విధంగా అభివృద్ధి చేస్తారనే ప్లాను మాకు

అందజేస్తారా ? అట్లాగే విశాఖపట్నం టూరిస్టు సెంటరుగా ఏవిధంగా అభివృద్ధి చేస్తారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : నేను దీనికి సమాధానం యిదివరకే చెప్పాను.

శ్రీ వి. వెంకటేశ్వర్లు : టూరిజం, డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఆధ్వర్యంలో యీ ట్రాన్స్‌పోర్టు వింగు కూడా పెట్టుకొని యీ టూరిస్టు కార్పోరేషన్‌ను ఏమైనా పరిశీలన చేస్తున్నాయా ? అటువంటి ప్రతిపాదన ఉంటే చాలా బాగా ఉంటుంది. ఈ యాత్రికులు అందరూ కూడా ఆ టూరిస్టు కేంద్రానికి వెళ్ళడానికి వీలు ఉంటుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి పరిశీలన చేస్తాము.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

## IRRIGATION OF WAGER UNDER SREERAMASAGAR PROJECT

SNQ. No. 1354-M: Sarvesri D. Sreepada Rao (Manthani) Y. S. Rajasekhara Reddy, A. Narendra, Baddam Bal Reddy, (Karwan) V. Sreeramuiu, N. Indrasena Redvy, Ch. Vidyasagar Rao and R. Sreenivasu Redby: (Ramayampet) will the Mintster for Major and Medium Irrigation be placed io state.

a) Whether it is a fact that the State Government have sent proposals to the Government of India reducing the quantum of water from 200 TMC to 142 TMC including 14 TMC from Maneru:

b) if so, the reasons for reducing the quantum of water and

c) Whethel there is any alternative proposals for impelementing the original schemes contemplated for irrigation by the erstwhile Hyderabad Government?

పెద్ద తరహా, చిన్న తరహా నీటిపారుదల శాఖామంత్రి : శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : కాదండి. 1వ దశ, 2వ దశ క్రింద చేర్చిన మొత్తం 16.115 లక్షల ఎకరాలను సాగుచేసేందుకు 200 టి.యం.సి. నీరు లభ్యం చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం దరిమిలా చేసిన సవివరమైన పరీక్షల ఆధారంగాను, కేంద్ర జల

సంఘం సలహాల మేరకు 171.71 టి.ఎం.సి.ల నీటి కోసం సవరించిన ప్రతిపాదనలు 31-7-1985న కేంద్ర జలసంఘానికి పంపడమయింది. ఇందులో మానేరు బేసిను నుండి లభించే 12.40 టి.ఎం.సి.ల నీటిని చేర్చలేదు. అయినప్పటికి 16.2 లక్షల ఎకరాలకు కావలసిన నీరు 188 టి.ఎం.సి.లు మాత్రమే కాగా మానేరు, కడెం బేసిన్ల నుండి లభ్యమయ్యే నీటిని కలుపుకొని మొత్తం 197 టి.ఎం.సి.ల నీరు లభ్యమవుతుంది.

గోదావరి దక్షిణ కాల్వ క్రింద 16.2 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలని ఇదివరకటి హైదరాబాదు రాష్ట్రం ఉద్దేశించింది. కాగా, శ్రీరామసాగర్ ప్రాజక్టు 1-2 దశలలో అన్ని కాల్వల క్రింద కలుపుకొని 16.115 లక్షల ఎకరాల ఆయకట్టును సాగుచేయాలని ప్రస్తుతం ఉద్దేశించడమయింది. అందుచేత ప్రస్తుత పథకంలో ఆయకట్టు ఏమాత్రం తగ్గలేదు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, కొన్ని కాంప్లికేటెడ్ యిస్యూలు యీ ప్రశ్నలో సప్లమెంటరీలలో ఉత్పన్నం అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి యీ ప్రశ్న హవుస్‌లో రాకుండా బయట డిస్కస్‌చేస్తే బాగుంటుంది.

Mr. Speaker : If all the Members agree to the suggestion of Mr. Indersene Reddy, I have no objection.

శ్రీ డి. శ్రీపాదరావు :అధ్యక్షా, మానేరునీరును 14 టి.ఎం.సిల నీరు ఇన్‌క్లూడ్ రాలేదు అన్నారు. I have a report published in the Deccan Chronicle dt. 5-7-1985. It says that the T.D.P. Govt. has withdrawn the earlier scheme and replaced for Stage-I అని చెప్పబడింది. మరి దీనిలో మానేరు నీరు ఇన్‌క్లూడ్ కాలేదన్నారు. స్టేజ్‌వన్ ఎప్పుడైతే యీ గవర్నమెంటు ప్రపోజ్ చేసిందో అపుడు శ్రీనివాసులురెడ్డి గారికి తెలుసు. వారు కౌన్సిల్‌లో సమాధానం యిచ్చారు. దానిలో మనం ఏదైతే ఎక్స్‌పర్టు కమీషన్ వేసినపుడు అన్నారు. ఎక్స్‌పర్టు కమీషన్, సెంట్రల్ వాటర్ కమీషన్ ఒప్పుకోక ఇంజనీరింగ్ కమీషన్‌వేసి 200 టిఎంసి వాటర్ సబ్‌స్టాంటివ్‌చేసి యీ మాదిరి అవి యివ్వవలసిందని కమీషన్ రిపోర్టు చెప్పే బదులు ఆ రిపోర్టు ఏమి అయింది? 200 టిఎంసిల దాన్ని 140 చేసి యీ స్టేజ్ వన్‌వాటర్ తీసుకునే అవసరం ఏమి ఉంది? 200 టిఎంసిలతో గవర్నమెంటు ప్రాజెక్టులను కట్టినపుడు ఎన్ని ఎకరాలు సేద్యం చేయడానికి? పూర్వపు హైదరాబాదు స్టేట్ ఏమి చెప్పింది? యీ మధ్య 200 టిఎంసి ఎన్ని ఎకరాలకు వస్తుంది. 140 చేస్తే ఎన్ని ఎకరాలకు ఎక్కడ పోతుంది? యిది క్లియర్‌గా చెప్పాలి 142 టిఎంసిల యిచ్చినపుడు 10 లక్షల ఎకరాలు సేద్యం అవుతుంది. 200 టిఎంసిల

వున్నపుడు ఎంత? అందుకు యీ వివరాలన్ని తెలుపాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. కె. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇంతకు మునుపు స్టేజ్ రెండులో చేయాలని కొంత భాగాన్ని .......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : తమకు ఒకసారి రిక్వెస్టు చేస్తున్నాను. ఇది కాంప్లికేట్ చేసి మనకు రావలసిన వాటర్‌ను This is an issue between the State and Central Governments. This will complicate the matters further... మీరు మళ్ళీ ఒక్కసారి ఆలోచించి డిస్కషన్ చేయడానికి అనుమతించండి.

Mr. Speaker: We will not allow such supplementaries. Which might embrass the State of Central Government.

ఇది ముఖ్యమైన విషయం. తెలంగాణాకు సంబంధించింది. బ్యాక్‌వార్డు ఏరియా నల్లగొండ, మెదక్ ఇతర జిల్లాలకు సంబంధించింది కాబట్టి హాఫ్ ఎన్ అవర్ లేదా వన్ అవర్ డిస్కషన్ యివ్వండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : సభ్యులు అడిగిన దానికి జవాబులు చెప్పమనండి.

శ్రీ ఇ.కె. కృష్ణమూర్తి : అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సెకండు స్టేజిలో కొంత భాగాన్ని పబ్లిక్ డిమాండుపై డిలిట్ చేసి స్టేజ్ వన్‌లో కలపడం జరిగింది. యీ స్టేజ్ వన్‌లో మనం కాకతీయ కెనాల్, 234 కి.మీ. 284 కి.మీ వరకు, ఆకేరు రివర్ వరకు కలపడం జరిగింది. లక్ష్మి కెనాల్ నిజామాబాదులో కలపడం జరిగింది, సరస్వతి కెనాల్ క్రింద కొంత భాగాన్ని కలపడం. దీన్ని స్టేజ్ వన్ తయారుచేసి 10 లక్షల (10.225) ఎకరాలకు రూపొందించి మరి సిడబ్లుసికి పంపడం జరిగింది. అంతేగాని, స్టేజ్ రెండు మానుకుంటామని సమస్యలేదు. దక్కన్ క్రానికల్ రిపోర్టు తప్పు. వరల్డు బ్యాంకు ఎసిస్టెన్స్ కొరకు మొత్తం 142 టిఎంసిని యీ స్టేజ్ వన్‌గా ఒప్పుకున్నాం. తరువాత, కడెం, మానేరు రిజర్వాయరును ఎక్స్‌క్లూడ్ చేసి 171 చిల్లర టిఎంసి మనం సిడబ్లుసి ప్రపోజల్ పంపడం లేకెప్పుగా జరిగింది. మానేరు డామ్ క్రింద వున్న 12 టిఎంసిల చిల్లర చేర్చాలని మరోసారి మనవిచేస్తున్నారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, యిపుడు మంత్రిగారి సమాధానం చాలా స్పష్టంగా వుంది. స్టేట్ రెండులో కొంత ఆయకట్టును, స్టేజ్ వన్‌లో కలిపి

ప్రజల అభిప్రాయం ప్రకారం ప్రభుత్వానికి, కేంద్రానికి పంపడం జరిగింది. అంత మాత్రం చేత స్టేజ్ రెండును వదులుకొనే ప్రసక్తి లేదు. మూడవ క్వశ్చన్‌లో మంత్రిగారు చెప్పారు— వారికి తెలుసో, తెలియదో— హైదరాబాదు ప్రభుత్వము (పూర్వపు) తలపెట్టింది. రూ. 16.3 లక్షలు అన్నారు. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వము తలపెట్టిన స్కీమ్ 23 లక్షల ఎకరాలు అండి. మనకు ఏమో, పోచం పాడు స్థలాలలో 200 టిఎంసి సర్‌ప్లస్ వాటర్ వాడుకోవడం సంపూర్ణ అధికారం వుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాదు పూర్వపు ప్రభుత్వం తలపెట్టిన, కరీంనగర్, వరంగల్లు నల్లగొండ ఆయకట్టు కవర్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కొత్త పథకాన్ని, ప్రాజెక్టును రూపొందించడానికి ఆలోచన చేసిందా? సమాధానం వుంటే చెప్పండి లేదా తరువాత యిప్పించండి.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : నా దగ్గర వున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం ఎర్‌స్టువైల్ హైదరాబాదు స్టేట్ కేవలం 16.2 లక్షల ఎకరాలు చేయడానికి మాత్రమే ప్రాజెక్టులను చేపట్టింది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : అది తప్పు. సత్యదూరము. 23 లక్షల ఎకరాలకు ప్రణాళిక వుంది.

Mr. Speaker: Please verify the figures and place the information before the House, as some members are expressing doubt about figures.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ : తెలంగాణా రీజినల్ కమిటీ అది ఏర్పాటు చేసిన సబ్ కమిటీ రిపోర్టు కూడా వుంది. యిది 8–5–1959. అందులో స్పష్టంగా వుంది. Sir, I have a report of the Sub-Committee of Telangana Regional Committee of 1959. It says this is a very important project, with a potential to irrigate 19.95 lakhs of acres and generate power. 1 lakh 25 thousand kwt. అనేది కూడా యిందులో వుంది. ఒక రికార్డు పూర్వకంగా వున్న సమాచారానికి భిన్నంగా తయారు చేసి చెప్పకుండా, డక్కన్ క్రానికల్ ఏమి రాశారు? ఏమి అనేది కాకుండా అసలు వాస్తవం ఏమిటి? దాంట్లో నిజంగా ఏమైనా వాటర్ ట్రైబ్యునల్ మనకు యిదివరకు ఎలాట్ చేశారు 200 టిఎంసి వాటర్. అటువంటప్పుడు సెంట్రల్ వాటర్ కంట్రోల్ కమీషన్ వారు ఎందుకు తగ్గించమని అడిగారు. ఎందుకు తగ్గించే ప్రపోజల్ పంపాలి? మన వాటర్ యొక్క క్లెయిమ్‌ను వదులుకుంటున్నామా? నష్టపోతున్నామా? అనేది ముఖ్యం.

మిస్టర్ స్పీకర్ : ఓంకార్‌గారు ఒరిజినల్‌గా రెండు సప్లిమెంటరీస్ ఎలా చేస్తున్నాము. As member has suggested.

Sri M. Omkar : I am giving notice for an hour discussion.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : గౌరవసభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డి గారు ఇంతకు ముందు ఒక సజెషన్ యిచ్చారు.

Mr. Speaker : That I will take into consideration and decide.

## RAISING OF DRY CROPS IN THE TAIL END WET LANDS OF NAGARJUNA SAGAR RIGHT CANAL OF PRAKASAM AND GUNTUR DISTRICTS

SNQ No. 1349-K: Sarvasri U. Venkateswarlu (Addanki) D. Veeraiah Chowdary (Ponnur) G. Nagi Reddy (Dharmavaram) and B. Ch. Garataiah (Bapatla) will the Minister for Major and Medium Irrigation be pleased to state :

a) Whether it is a fact that the CADA Officers informed through a notification to the ryots to raise only dry crops in the wet lands situated at the tail end of the canal connected to the right canal of Nagarjunasagar Project in Prakasam and Guntur Districts as water cannot reach those lands :

b) if so, the extent of wet land to which water cannat be supplied:

c) the reasons for these circumstances?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : (పెద్దతరహా నీటి పారుదల శాఖామంత్రి

లేదండి.

బి) సి) ఈ ప్రశ్నకు తావులేదు.

10.30 a.m. శ్రీ యు. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మొదటి ప్రశ్నకి సమాధానం లేదు అవి అన్నారు. కాని అదిసత్యదూరము. గుంటూరు జిల్లాలో కూడ అధికారులు వెట్‌లాండ్ కల్టివేషన్ నుంచి ఐ.డి. కల్టివేషనుకి కొన్ని భూములు మార్చుకోమని కొన్ని గ్రామాలలో వారు చెప్పడం జరిగింది. అ మేరకు నోటిఫికేషను కూడా ఇస్తున్నాము అవి

చెప్పారు. ఈ విషయం నేను గుంటూరు జిల్లా కలెక్టరుగారితో కూడా మాట్లాడడం జరిగింది. మామూలుగా ఇటువంటి నోటిఫికేషన్ జిల్లా కలెక్టరుగారు ఇస్తూ ఉంటారు. కాని జిల్లా కలెక్టరుగారు మాత్రము ఇటువంటి నోటీసు ఏమీ ఇవ్వలేదు అన్నారు. గ్రామాలలో మాత్రము ఈ వెట్‌లాండు కల్టివేషనుది ఐ.డి. కల్టివేషనుకి మార్చుకోవలసిందిగా కూడ అధికారులు వారితో చెప్పడం జరిగింది. దాని ద్వారా అనేకమంది రైతులు వెట్‌లాండు సాగుకు నార్లు పోసుకుని కూడా ఈ ఐ.డి.కి కన్వర్టు చేయడం వల్ల ఈ నార్లు అన్ని ఎండిపోయి రైతులు చాల ఇబ్బందులకు గురి కావడం జరిగింది కాబట్టి ఈ విషయంలో సమాధానం మళ్ళీ ఇంకొకసారి అయినా తెప్పించి మంత్రివర్యులు వ్రాత పూర్వకంగా అయినా సప్లయి చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా చెప్పాను. కాడా డిపార్టుమెంటు ఎటువంటి నోటిఫికేషను జారీ చేయలేదు. టెయిల్ ఎండు ప్రోబ్లెమ్ దృష్టిలో పెట్టుకుని అక్కడ కొంతమంది అధికారులు రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వారికి చెప్పి ఉండవచ్చునేమో ఓరల్‌గా అది మాకు సమాచారము అందలేదు. సభ్యులు అడిగినట్లు రిటెన్ ఆన్సరు పంపడానికి ఏమీ అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, వెంకటేశ్వర్లుగారు చెప్పినది వాస్తవం. కొన్ని ప్రాంతాలలో ఇటువంటి ఉత్తర్వులు ఒరల్‌గాగాని రిటెన్‌గాగాని ఇవ్వడం జరిగింది. టెయిల్ ఎండు భూములకు సంబంధించి అసలు విషయం తీవ్రమైనది కనుక దీనికోసం ఉద్దేశించిన ఆల్టర్‌నేటివ్ స్కీమ్సు అమలు జరపడానికి కావలసిన నిధులు తగినన్ని కేటాయించిందా? ఈ సంవత్సరం అయినా ఆ రకంగా కేటాయిస్తున్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, టెయిల్ ఎండు ప్రోబ్లెమ్ సాల్వు చేయడానికి సప్లిమెంటేషను స్కీమును గురించి గౌరవ సభ్యులు సూచించిన ప్రకారము ఈ సంవత్సరం తీసుకోవడానికి కూడా ప్రభుత్వము సిద్ధము అయింది. కావలసిన నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. జయరాం బాబు (గుంటూరు II) : నాగార్జునసాగర్ టెయిల్ ఎండ్సులో నా నియోజకవర్గమునకు చెందినటువంటి కొన్నుపాడు అనే గ్రామంలో వాటరు లేక చాల యిబ్బంది పడడం జరుగుతోంది. టెయిల్ ఎండ్సులో కొంత అక్కడ వాటర్ సెస్సు అని వెట్‌లాండు అని చెప్పి వసూలు చేస్తూ ఉన్నారు. తరువాత అక్కడ ఉన్నటువంటి స్థానిక ఇరిగేషన్ అధికారులను అడుగుతూ ఉంటే ఎగువ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు నీరు ఎక్కువగా వాడుకోవడం వల్ల ఈ

టెయిల్ ఎండ్సులో ఇబ్బందులు వస్తున్నాయి అని చెబుతున్నారు. అది నిజమేనా? అలాగే చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసన సభ్యులతో ఈ టెయిల్ ఎండ్సు ప్రోబ్లెమ్సు మీద కమిటీ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టులు వచ్చినాయా, దానివల్ల మంచి ఫలితాలు వచ్చినాయా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : గౌరవ సభ్యులు చెప్పిమాట వాస్తవమే. పైన ఉన్నటువంటి రైతులు ఎక్కువ నీరు వాడుకోవడం వల్ల క్రింద రైతులకు సకాలములో నీరు అందించలేక పోయినమాట వాస్తవమే. అధ్యక్షా, గత ప్రభుత్వంలో టెయిల్ ఎండు కమిటి ఒకటి ఫారమ్ చేయడం జరిగింది. వారు కొన్ని రికమెండేషన్సు రిపోర్టులో పొందుపరచి గవర్నమెంటు వారికి కూడా ఇవ్వడం జరిగింది. దాంట్లో ఒకటి ఏంటి మలేరియా జోన్సుని ఇన్‌క్లూడు చేయమని టెయిల్ ఎండు కమిట రిపోర్టులో ఉంది. అది ఒకటి తప్ప మిగతా అన్ని రికమెండేషన్సు ఏక్సెప్టు చేసినాము అని తెల్పుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ) : ఏంటి మలేరియా జోన్సుని ఎక్సుక్లూడు చేశాము అని అంటూ ఉన్నారు. నిజంగా టెయిల్ ఎండుకి వాటరు రానటువంటి సందర్భాలు మా నియోజక వర్గంలో ఎక్కువగా ఉన్నాయి. గుంటూరు బ్రాంచి కెనాలుగాని తరవాత బండారుపల్లె మేజరుగాని. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వము ఏమైనా ఆల్టర్నేటివ్ స్కీమ్సు ప్రపోజు చేయడానికి సిద్ధముగా ఉందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఇంతకు ముందు గౌరవ సభ్యులు అడిగిన దానికి సప్లిమెంటు స్కీమ్సు తీసుకోడానికి ప్రభుత్వము సిద్దముగా ఉంది అని చెప్పాను. లాస్టు టైము అక్కడ మీటింగు జరిపినప్పుడు కూడా గౌరవ సభ్యులను ఏమైనా స్కీమ్సు ఉంటే సూచించమని కూడా చెప్పాము. దాని ప్రకారము ఈ టెయిల్ ఎండ్సు ప్రోబ్లెమ్సు సాల్వు చేయడానికి ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

## WRITTEN ANSWERS TO QUESTIONS

## DHOBIGHATS IN ALAMPUR SANTHINAGAR AND RAJOLI VILLAGES

71—

55 Q.—Sri R. Ravindranath Reddy : Will the Chief Minister be pleased to state :

a) whether there is any proposal before the Government to provide "Dhobighats" in Alampur, Santhinagar and Rajoli villages of Alampur Taluk, Mahabubnagar district; and

b) if not, whether the Government will consider to provide Dhobighats at least now in those villages?

71—

55 A.—(a) No Sir.

b) During the year 1984-85, an amount of Rs. 1.00 lakh was released for Gram Panchayats of Mahabubnagar district for the construction of Dhobighats, For the year 1985-86 Government have decided to release Rs. 55.00 lakhs to the Gram Panchayats, Municipalities and Municipal Corporations in the State and an amount of Rs. 27.50 lakhs has since been released as the first instalment. The Director of Backward Classes Welfare will make the release of funds among the Panchayats, Municipalities and Municipal Corporation as per their needs. According to the scheme, the maximum cost per Dhobighat is Rs. 50,000 and 50% of this will be subsidised by the Government in respect of Municipal Corporation. In respect of Gram Panchayats and Municipalities the entire amount will be subsidised. The District Planning Board will decide upon the allocation of funds to units and accord administrative sanction. The Panchayats of Alampur, Santhinagar and Rajoli villages if interested in the above scheme may apply with Plans and Estimates to District Social welfare Officer (Backward classes Welfare), who will place the proposals before the District Planning Board of consideration.

## INCLUSION OF APIL AND AMAGARI TANKS INTO AYACUT OF KRISHNAPURUM PROJECT

72—

323 Q.—Sri R. Chenga Reddy : Will the Chief Minister be pleased state :

a) whether it is a fact that Apil Tank (Althur) Amagari Tank (Pandirikuppam) are included into Ayacut of Krishnapuram Project in Chittor District: and

b) if so, the reasons thereof ?

A.—(a) No, Sir.

b) Does uot arise.

## CANALS TO SREEHARIPURAM TANK

73---

329 Q.---Sri R. Chenga Reddy : Will the Chief Minister to pleased to state:

a) whether it is a fact that Sreeharipuram tank has been constructed 3 years back:

b) if so, whether canals have been dug: and

c) if not, the reasons thereof?

A---a) Yes, Sir

b) The Scheme work is completed in all respects except excavation of some field channels.

c) The field channels will be completed shortly and water will be supplied to field after it is stored in the tank during the ensuing monsoon period.

## INDUSTRIAL ESTATE AT CHILKALURIPET TOWN

74---

521 Q.---Sri G. Venkateshwara Rao : Will the Chief Minister be pleased to state:

a) Whether the Government propose to set up an Industrial Estate at Chilkaluripet Town, Guntur District:

b) if so, when:

c) the extent of land acquired for the Industrial Estate :

d) the total estimated cost of the Estate: and

e) the nature of Industries to be set up?

A---a) Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited is taking steps to set up an Industrial Estate at Chilkaluripet.

b) A requisition has been sent to the Revenue Department for acquisition of 59 39 acres of land of Purushottapatnam village on Chilkaluripet, Narsaraopet road on 19-10-1984. Action to set up the Industrial Estate will be taken soon after possession of land is taken under Land Acqvisition Act provisions which may take about a year.

(c) 59 39 acres under acquisition.

(d) The estimates would be worked out only after taking over the land and getting layout approved from the District Town Planning.

(e) Mostly Automobile Industries and other industries.

PROBLEMS OF RAJAKAS

75—

626 Q—Sarvasri M.V. Mysura Reddy and R. Chenga Reddy : Will be the Chief Minister be pleased to State :

(a) whether it is a fact that a memorandum dated 18-3-1985 has been received from Dr. M. Anjaiah, founder, Chairman, A. P. Rajakas Abhivrudhi Samstha to solve unsolved problems of Rajakas in the State ;

(b) if so, what are their unsolved problems ; and

(c) the steps taken by the State Government to solve them ?

A.—(a) Yes Sir.

(b) (i) To provide necessary funds in the current year's budget to open Ashram Schools for the children of Rajakas as in the case of fishermen and waddaras etc.

(ii) As per the Public Health Act of Madras, the rearing of fish is prohibited in the tanks under the use of professional washermen and hence the contraversial G.O. may be amended and those tanks may be given to Washermen with full rights by prohibiting the rearing of fish in those tanks.

(iii) Inclusion of Rajakas in the list of Scheduled Castes.

(iv) Sanction of Rs. 5.00 crores during 1985-86 to the A.P. Washermen's Cooperative Societies Federation Limited, Hyderabad as loan for distribution as loan to Rajakas.

(v) Sanction of Rs. 12.00 Crores during 1985-86 and allot Rs. 50.00 lakhs to each district towards construction of Dhobighats.

(vi) By amending the G. O. suitably so that the tanks situated in towns and villages may be given free without any lease. Where there are no tanks and wells, construction of sheds and digging of wells and installing motors may be done at a cost of Rs. 50,000 for professional use.

(vii) 50% subsidy under DRDA and 30% margin money from Backward Classes Corporation and 20% loan from Banks may be provided to the washermen in villages and towns to purchase tools. Necessary funds may be provided in the budget to provide loans to washermen in villages from Rs. 1,000 to Rs. 3,000 and in towns from Rs. 2,000 to Rs. 50,000.

(viii) To earmark 10% reservation from the quota of the housesites allotted to Backward Classes for Rajakas and also earmark 10% from the quota of the houses allotted to the Weaker Section to the Washermen.

(ix) Every Sunday may be declared as a holiday for the professional Washermen.

(x) Sanction of Rs. 100 p.m. for those professional washermen who have completed the age of 55 years.

(c) The steps taken by the Government on the above points are as follows:

(1) There is no provision in the budget for opening of Ashram Schools for the children of Rajakas.

(2) The matter is under consideration in Panchayat Raj Department.

(3) Government have already recommended to the Government of India for inclusion of Rajakas in the list of Scheduled Castes.

4) There is no such proposal under consideration of the Government. However, during 1985-86, an amount of Rs. 55.00 lakhs was released in G.O. Rt. No. 415, S.W. (P) Dept., dated 14-6-85 towards construction of Dhobighats. The same will be released to the District Planning Boards.

5) During the year 1985-86 an amount of Rs. 55.00 lakhs is provided. It is not possible to allot Rs. 50.00 lakhs to each district due to paucity of funds.

6) The matter is under consideration in Panchayat Raj Department. Regarding construction of sheds etc., at present the same is being implemented in the villages and towns whereve necessary.

7) During the year 1985-86 an amount of Rs. 5.00 lakhs is provided in the Budget towards subsidy to Washermen and Barbers for Economic Support Scheme. Out of which an amount of Rs. 1.25 lakhs was released as first instalment. An amount of Rs. 200 will be sanctioned to each beneficiary.

8) There is no reservation in providing house-sites. A combined list of eligible persons would be made and the required land would then be acquired for allotment of house-sites. However, the budget amount should be spent at the rate of 10% for Scheduled Tribes and out of the remaining amount 50% for Scheduled Castes, 25% for Backward Classes and 25% for Economically Backward Classes. Since all the Rajaka community eligible families are being covered in providing housesites in a phased manner, there is no apparent need to allocate some of the amount exclusively for acquisition of land for providing house-sites and houses to Rajaka community.

9) The professional washermen do not come under the purview of the Trade Union. Hence, Government is unable to take any action in the matter.

10) According to the existing Rules, all destitute persons of 65 years and above and all Physically Handicapped destitutes irrespective of their age, who are domiciled and have resided in the State of Andhra Pradesh for a continuous period of 3 years on the date of application, are entitled to Old Age Pensions.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) : ఇక్కడ సుప్రీంకోర్టు తీర్పు గురించి రెండుసార్లు చర్చ జరిగింది. మొదట సుప్రీంకోర్టు తీర్పు రావడంతోనే అది ఎప్పుడు ఇంప్లిమెంటు చేస్తారని అడిగితే ఆ వివరాలు ఇంకా ప్రభుత్వానికి అందలేదు. అందిన తరువాత స్టేట్‌మెంటు చేస్తామని చెప్పారు. రెండవసారి మేము హవుస్‌లో అడిగితే దానిలోని లీగల్ ఇంప్లికేషన్సు పరిశీలించిన తరువాత సెప్టెంబరు 15వ తేదీన స్టేట్ మెంటు చేస్తానని దానిని సభకన్నా ముందు బైట వెల్లడించనని చెప్పారు. చెప్పి ముఖ్యమంత్రిగారు ఢిల్లీ సమావేశంలో ముందు చెప్పారు. అది ఈ శాసనసభను కించపరచినట్లు అవుతుంది. ఆనాడు ఈ సభకు హామీ ఇచ్చారు-ఏ రూపంగాను ఈ విషయాన్ని బైట వెల్లడించనని. ఆర్థికంగా బర్డెన్ ఎంత పడుతుందో ఆలోచించి ఈ సభలో స్టేట్‌మెంటు చేస్తానని చెప్పి ఈ రకంగా ఢిల్లీ సభలో చెప్పడం సరైన చర్య కాదని మనవి చేస్తున్నాను. దీనిమీద చర్చ జరగాలని, దీనికి ముఖ్యమంత్రిగారు వచ్చి సరైన సమాధానం చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

శ్రీ నాయని నరసింహారెడ్డి : సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఈ హవుస్‌లో నేను మొదట ఈ ఇష్యూ గురించి రెయిజుచేసి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని అడిగాను. ఇంకా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం రాలేదని, వచ్చిన తరువాత హవుస్‌లో చెబుతానని ముఖ్యమంత్రిగారు అన్నారు. తరువాత దానిని చర్చించాము. వివరాలు వచ్చిన తరువాత చెబుతామని అన్నారు. తరువాత పత్రికలకు న్యూస్ రిలీజు చేసారు. రిటైరు అయిన వారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకునేది లేదు, అందరిని కూర్చోబెట్టి జీతాలు ఇస్తామని పేపర్లో వచ్చింది. హవుస్‌లో డిస్కషను అయిన తరువాత బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో మాట్లాడినప్పుడు 4వ తేది తరువాత స్టేట్‌మెంటు చేస్తానని ముఖ్యమంత్రిగారు అన్నారు. తరువాత ఈ హవుస్‌లో అందరూ పట్టుబడితే సెప్టెంబరు 15వ తేదీలోగా స్టేట్‌మెంటు చేస్తానని అన్నారు. కాని ఢిల్లీలో సుప్రీంకోర్టు జడ్జీలముందు, ప్రధానమంత్రి ముందు హవుస్‌ను మిస్‌లీడ్ చేసేవిధంగా హవుస్‌ను కించపరిచే విధంగా సుప్రీంకోర్టు తీర్పువల్ల బీదవారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఈ హవుస్‌లో చెప్పకుండా ఢిల్లీలో ఏవైతే వ్యాఖ్యలు చేసారో అవి అసంబద్ధమైనవి. ఆరకంగా అక్కడ వారు వ్యాఖ్యానించిన దానికి మేము అభ్యంతరం చెబుతున్నాము. అది హవుస్‌ను లెట్‌డౌన్ చేసే విధంగా ఉందని మనవిచేస్తున్నాను.

شری محمد امان اللہ خان :- بات دراصل ایسی ہے کہ ہندوستان میں ہمارے چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب ایک ایسا نیا جھگڑا کھڑا کر دیئے ہیں عدلیہ اور مقننہ کا - سپریم کورٹ نے جو فیصلہ دیا ہے گورنمنٹ ایمپلائیز کے تعلق سے اس پر چیف منسٹر صاحب نے اس ہاؤز میں وعدہ کیا تھا کہ میں غور و خوض کرنے کے بعد ۱۵ ستمبر کے اندر جواب دوں گا - لیکن دوسرے ہی روز دہلی جا کر ایک بیان دے دیا - لیکن آندھرا پردیش کی عوام یہ دیکھ رہی ہے کہ آندھرا پردیش کی مقننہ کا سر نیچا ہو چکا ہے - سپریم کورٹ کے فیصلہ سے چیف منسٹر صاحب بہت ہی پریشان ہیں کہ حکومت کو کیا فیصلہ کرنا چاہئے - چیف منسٹر صاحب آج حیدرآباد میں رہنے کے باوجود ایوان کیوں نہیں آئے ہیں - یہ ایک غلط روایت کھڑی کر رہے ہیں - اسپیکر صاحب آپ کو چاہئے کہ آپ فوری چیف منسٹر کو طلب کریں کہ وہ آئیں اور اسمبلی میں اس تعلق سے جواب دیں - اور اس مسئلہ پر بحث کی اجازت دی جائے -

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

శ్రీ ఎమ్. ఓంకార్ : అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రమైనది. గౌరవ 11.30 a.m. సభ్యులు చాలామంది వివరంగా చెప్పారు. నేను ఆ వివరాలలోకి పోనవసరంలేదు. అసలు ఏ కాంటెక్స్టులో ముఖ్యమంత్రి ఈ విషయం గురించి చెప్పారో చూడాలి. అసలు సుప్రీంకోర్టు తీర్పు ఈ ప్రభుత్వం అమలుపరుస్తుందా లేదా అనే అనుమానం వస్తున్నది. బయట ఒక స్టేట్‌మెంట్‌చేసి - అనుమానంరేకెత్తే విధంగా - అటు న్యాయవ్యవస్థకు, ఇటు శాసన వ్యవస్థకు, మంచిగాలేని విషయాలు చెప్పడం బాగా లేదు. అది ఇంప్రాప్రయిటీ అవుతుంది. అందుకు నేను నిరసన వ్యక్తం చేస్తు న్నాను. ఇలాంటి తీవ్రమైన సమస్యవచ్చినప్పుడు మీరు మాకు అందరికీ మాట్లాడే అవకాశం ఇచ్చారు. శాసనసభా వ్యవహారాలలో అనుభవం ఉన్నవారిగా కొంత మంది నాలాంటివారం ఇంకా బ్రతికేఉన్నాము-చచ్చిపోలేదు. మీరు హవుసు ఎడ్జర్న్ చేశాడు-తరువాత చేయవలసిన పని--తరువాత ఎలా ప్రొసీడ్‌కావాలి ఆలోచించి ఉంటే బాగుండేది. మీరు ఉదారంగా సమయం ఇచ్చారు - అందుకు ధన్యవాదాలు తెల్పు తున్నాను. ఎవరి వాదం వారు చెప్పుకోవాలి-ప్రభుత్వంకూడా తనను డిఫెండ్ చేసు కోవాలి. ఇది అందరికీ సంబంధించిన సమస్య. మీరు కూడా దీనిగురించి హృదయ పరిశోధన చేసుకోండి. మీరు కూడా నెగెటివ్‌గా కాకుండా పాజిటివ్‌గా ఉండాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలీ : మాట్లాడటానికి లేచి నిలబడ్డారు

Mr. Speaker : I have already said that I will give a chance only to the Leaders.

శ్రీ మహమ్మద్ రజబలీ (సుజాతానగర్) : నాకు మాట్లాడేందుకు ఒక్క- అవకాశం ఇవ్వండి.

Mr. Speaker : I request you to sit down. Mr. Rajab Ali you are a senior leader.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇందులో రెండు విషయాలు ఇమిడి ఉన్నాయి. How is this august Assembly affected? How are the employees affected?

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

ఈ రెండు పాయింట్స్ ఉన్నాయి. ముఖ్యమంత్రి అభిప్రాయాలవల్ల ఎవరికైనా నష్టం జరిగిందా ఏవరికీ నష్టం జరగలేదు. ఈ సభను అవమానపరచాలనే ఉద్దేశం ముఖ్యమంత్రికి లేదు. ఈ సభ అంటే వారికి ఎంతో గౌరవం ఉంది. ఈ సభను సంప్రదించాలని ఉంది అని అనుకున్నారంటే వారికి ఎంత గౌరవం ఉంది తెలుస్తున్నది. ఇందులో బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి లేదు - ఎక్కడా అవమానం జరగలేదు. కనుక బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి లేదు. ఈ సభను గురించి ఏమీ మాట్లాడలేదు కనుక ఇందులో బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

How are the employees affected

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విషయములో శాసన సభలో సెప్టెంబర్ 15 లోగా ప్రకటన చేస్తామని అన్నారు. అక్కడ ఢిల్లీలో ఉద్యోగులకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వడం లేదనిగానీ మరొకటిగానీ చెప్పలేదు. సుప్రీంకోర్టు తీర్పు గురించి చెప్పారు. ఎంప్లాయీస్‌కు ఇవ్వము అని ఏమీ చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు చేయబోయే ప్రకటన అందరికి సంతృప్తి కలిగించే ప్రకటనగా ఉంటుంది ఎవరినీ-ఎఫెక్టు చేసేదిగా ఉండదు, ఇక సుప్రీం కోర్టుకు కంటెంప్టు విషయం గురించి అది నిర్ణయించవలసింది. ఈ సభకాదు సుప్రీంకోర్టు నిర్ణయించాలి. అక్కడ ఎవరైనా కంటెంప్టుఆఫ్ కోర్టు క్రింద ఫయిల్‌చేస్తే వారు నిర్ణయించాలిగానీ కంటెంప్టు ఆఫ్ కోర్టు నిర్ణయించే హక్కు మనకు లేదు. వారు వెలిబుచ్చిన అభిప్రాయం ఎవరికీ ఇబ్బంది కలగకుండా చెప్పారు. అది పాలసీ విషయం కాదు కాబట్టి శాసనసభ జరిగేటప్పుడు పాలసీ స్టేట్‌మెంట్ ఇవ్వకూడదు కాబట్టి వారి అభిప్రాయం చెప్పారు. దానివల్ల ఈ సభా హక్కులకు ఏమీ భంగం కాలేదు అది పాలసీ స్టేట్‌మెంట్ కానందువల్ల. దయచేసి ఇంతటితో ఈచర్చ ముగిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. ఈ సభలో ప్రకటన చేస్తానని, ముఖ్యమంత్రి బయట చెప్పడం స్పష్టంగా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద వస్తుంది. ఈ కాంట్రవర్సీని తేల్చడానికి ముఖ్యమంత్రిని పిలిపించండి. అధ్యక్షా.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ క్యాబినెట్ కాలీగ్ ఎవరైనా చెప్పవచ్చు-ముఖ్యమంత్రే చెప్పాలని లేదు.

( ఇంటరప్షన్స్ )

ప్రభాకరరావుగారు అడిగిన దానికి నేను జవాబు చెబుతాను - ముఖ్యమంత్రి పాలసీ స్టేట్‌మెంట్ ఈ సభలో చేస్తాను అన్నారు. బయట చేయలేదు. బయట చేసింది పాలసీ స్టేట్‌మెంట్ కాదు ఈ సభకు సంబంధించింది కాదు.

( ఇంటరప్షన్స్ )

చాలా మంది సభ్యులు ఒకేసారి లేచి మాట్లాడటం మొదలు పెట్టారు

Mr. Speaker : Now I have heard all the Opposition Leaders and I have also heard Sri N. Srinivasul Reddy. The adjournment motion given by Sri A. Dharma Rao and others is rejected and disallowed.

(Cries of no, no)

Mr. Speaker : I am not going to say anything. I have given my ruling.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : ఇదే సబ్జక్టు మీద 329 క్రింద నోటీసు యిచ్చి ఉన్నాము.

Mr. Speaker : All 329 notices on the subject have been disallowed. I am not considering any one of them.

(ఇంటరప్షన్స్)

(Sri P. Janardhan Reddy, Sri S. Vijayaramaraju and Sri K. Prabhakara Rao from Congress-I Benches were seen coming near the well of the House)

Sri S. Vijayaramaraju : You dissolve the House.

(Interruptions)

(Sri N. Amarnatha Reddy and some others were seen advancing towards the well)

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

(Interruptions)

Mr. Speaker : Order in the House. No slogan shouting in the House.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మా వాయిదా తీర్మానం ఎలా చేయాలి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker : I have already disallowed. Mr. Prabhakara Rao garu, take care of your Members please. You cannot insist having given a ruling. Mr. Janardhana Reddy, I am not allowing please.

(Interruptions)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు : ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ జరుగుతున్నప్పుడు హౌస్‌కు రాకుండా ఉండవచ్చునా?

Mr. Speaker : No, this is not the way. Now, I may have to name Mr. Janardhana Reddy, Mr. Rajasekhara Reddy, Mr. Raju. Those who want to defy, I am going to name them.

(Interruptions)

First you go to your seats, please. Mr. Rajasekhara Reddy.

శ్రీ ఎన్. విజయరామరాజు : మా వాయిదా తీర్మానం ఎలా చేయాలి.

Mr. Speaker : You should know how to address the Chair. The minimum courtesies, you do not have. I am not going to take back. I have to the name them...I am not going to allow.

(Interruptions)

Mr. Ramachandra Reddy, please come here...

(Sri P. Ramachandra Reddy was seen going to the podium)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : మేము యిదే సబ్జక్టు మీద రూలు 329 క్రింద నోటీసు యిచ్చి ఉన్నాము. దీనిని రిజక్టు చేయడం అన్యాయం. పూర్తిగా

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Government Employees.

ప్రజాస్వామ్యానికే అన్యాయం జరుగుతున్నది. కనుక దీనికి నిరసనగా యీనాడు మేము సభ నుండి మా పార్టీ సి.పి.ఐ. సభ్యులము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టి సభ్యులు వాకౌట్ చేసిరి)

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు : మేము ప్రెస్ చేసిన 329 తమరు రిజక్టు చేసినందుకు మా బి.జె.పి. సభ్యులం వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. పార్టి సభ్యులు వాకౌట్ చేసిరి)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : ముఖ్యమంత్రిగారు యేదైతే హవుస్ బయట ప్రకటన చేసినారో, దానికి నిరసనగా మా జనతా పార్టి సభ్యులము వాకౌట్ చేసున్నాము.

(జనతా పార్టి సభ్యులు వాకౌట్ చేసిరి)

شری محمد امان اللہ خان : چیف منسٹر صاحب حیدرآباد میں رہنے کے باوجود اِس ہاؤز میں آکر کوئی جواب نہیں دیا اس پر مجلس اِتحاد المسلمین پارٹی کی واک آؤٹ کرتی ہے ۔

శ్రీ బి. వెంకటేశ్వరరావు : దీనికి నిరసనగా మా పార్టి మార్కిస్టు పార్టి సభ్యులము వాకౌట్ చేస్తున్నాము.

(మార్కిస్టు పార్టి సభ్యులు వాకౌట్ చేసినారు.)

శ్రీ ఎం. ఓంకార్ : కనీసం ఆ 329కి అనుమతి యిచ్చి ఉండవలసింది. పైగా ముఖ్యమంత్రిగారు వైపు నుంచి దాని విషయంలో సమాధానం యిప్పించవలసిన అవసరం యెంతో ఉంది. ముఖ్యమంత్రి గారు హవుస్‌కు వచ్చి ఉండవలసింది. అటువంటి అవకాశం కలుగజేయనందుకు దీనికి నిరసనగా మా పార్టి ఎం.సి.పి.ఐ. సభ్యులము వాకౌట్ చేస్తున్నాము.

(ఎం.సి.పి.ఐ. సభ్యులు వాకౌట్ చేసిరి.)

( యింటరప్షన్స్ )

re : Statement made by the Chief Minister at Delhi on the Judgment of Supreme Court regarding Retired Governmenf Employees.

Mr. Speaker : Please do not stand here. Kindly go to your seats. I once again request you Mr. Janardhana Reddy, Mr. Rajasekhara Reddy. Whatever you want to do, you might do but do not stand here. This is not the place.

( Interruptions )

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి : మా నోటీస్ ఎలా చేయండి.

Sri Md. Jani : Call the Chief Minister.

Mr. Speaker : Whenever time arises. To-day I have given a ruling and I am not going to be disturbed. Chief Minister is running a temperature of 103o and that secret information I did not want to disclose.

(Interruptions)

Mr. Speaker : The Chief Ministet is running 103° Degress temparature.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : మొత్తం అందరికి జ్వరం వచ్చినట్లుంది. ఈ దెబ్బతో.......

డా॥ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : మొత్తానికి ఆంధ్ర రాష్ట్రానికి టెంపరేచరు తెప్పించారు.

(Interruptions)

## ANNOUNCEMENT

re : Laying of the papers on the Table of the House— Matters under rule 329 and 74 and Papers laid on the Table— Included in the Agenda to-day i.e., 2-9-1985.

Mr. Speaker : All the answers under Rule 329 and Calling Attention Matters of Urgent Public Importance are deemed to have

re : Laying of the papers on the Table of the House - Matters under rule 329 and 74 and Papers laid on the Table - Included in the Agenda to-day i.e.,

been placed on the Table of the House. All the papers under 'Papers to be laid on the Table' are deemed to have been laid on the Table of the House.

It is also deemed as though the Annual Financial Statement (Demands) is laid on the Table of the House and Demands passed.

Now the House is adjourned to meet again at 8-30 a. m. to-morrow. 11.53 a.m

*The House then adjourned to meet again* at 8-30 a.m. on 3-9-1985.

## APPENDIX

re : As per the announcement made by the Hon'ble Speaker, all the statements under Rule 329, under Rule 74 of the A.P. *Legislative Assembly Rules and Papers Laid on the Table of the* House, that are included in the Agenda of 2-9-1985 are deemed to have been placed on the *Table* of the House.

## MATTERS UNDER RULE 329

reg : Crops damaged by wild elephants in Chittoor District.

In the last two years, a herd of wild elephants, approximately 7 in number, have been periodically appearing in the forest of Palamaneru and Kuppam Ranges of Chittoor district. These are the areas of the district which protude into Tamilnadu and Karnataka States. Migration of elephants has been occurring from these adjoining States. The first report of the elephant in this area was received in March 1984. In july 1984 efforts were made to drive away to Tamil Nadu after keeping a watch on their movement. But they have been moving across the border in a criss cross fashion. It is reported that this migration is taking place from the adjoining Tamilnadu forest due to change ot ecological conditions of forest there and disturbance caused due to drought, drying up of water resources etc.

re : Laying of the papers on the Table of the House- Matters under rule 329 and 74 and Papers laid on the Table- Included in the Agenda to-day i.e., 2-9-1985.

The herd of 7 elephants activities of which have been re po-rted since May 1985 are seven in number (3 males, 3 females and one calf). The elephants are reported to have charged villagers and cattle herd men when they entered forest. The elephants have also entered into agricultural fields adjoining forests and damaged crops particularly those fields having sugar cane, Ragi and Paddy etc. One report has been received recently involving 41 fields which were damaged. In the same report 5 cases of deaths and 3 cases of injuries caused by herd of elephants, were reported. The deaths were reported to have occurred on 24th May 85, 6th July 85, 3rd August 85, 10th August 85 and 19th August 85. In most of these cases it is reported that the deaths or injuries occurred because of human intervention in the way of elephants. A recent report reveals that one possible reason for the elephants attacking human beings may be that one of the female elephant is reported to have lost its baby elephant in Tamilnadu and is alone probably attacking persons. In the case of deaths and injuries action is taken by the Forest Department to pay compensation under the powers recently delegated by the Government. Precautionary steps have been taken by the Department to advice villagers and cattle herd men about the elephants movement by way of tom tom and pamphlets distributed in telugu. In view of the importance of the matter Additional Chief Conservator of Forests (Wildlife) has been asked to visit these areas immediately to study the situation and propose measures for tackling the problem.

reg : Brutal lathi-charge on the students by the police on 28-8-1985 at Indoor Stadium, Hyderabad.

On 28-8-1985 at 12 noon about 500 students belonging to various student organisations of different colleges in the city took out a procession to represent their grievances with regard to alleged irregularities and bungling of marks statements in Osmania University examinations. Permission was accorded to them to take out the procession upto the Indoor Stadium, Fathemaidan club with the understanding that a few representative will be taken in delegation

to the Andhra Pradesh Legislative Assembly to present their grievance before Minister for Education. The procession was escorted by the police from Nizam College Hostel and it was stopped at the above Indoor Stadium. The student leaders were requested to select a delegation among themselves to be taken to Andhra Pradesh Legislative Assembly to present their memorandum if any to the concerned.

They declined to form a delegation under the pretext that they could not come to a consensus and therefore all of them should be allowed to go to the Assembly. In the alternative they wanted that the Education Minister should go over to the Indoor Stadium and talk to them. They were explained that the orders promulgated under section 144 Cr.P.C. are in force, no procession can be permitted into the Assembly and their delegation upto 20 persons representing various organisations can be taken to the Assembly.

The students were adament and insisted that all of them should be permitted to go to the Assembly or the Minister for Education should come down to them. All of forts to persuade the students became futile. The student leaders were adamant and tried to Preak the police cordon while the students from behind simultaneously started pelting stones at the police. The situation was going out of control. Only 42 students were arrested under section 151 Cr.P.C. and removed to Nampally Police Station. Seeing this, the crowd pelted stones at the police. Then the police swung Into action and dispersed them by waving lathies i.e. by show of force. A case in Cr. No. 466/85 under Section 151 Cr P.C. was registered at Saifabad Police Station. All the arrested 42 students were released on the afternoon of 28-8-1985 on taking self Surety bonds.

The allegation that the students were brutally lathi charged by the police on 28-8-1985 is not true. The 42 students had to be arrested as they were bent upon defying the prohibitory orders

under Seotion 144 Cr.P.C. and the Law and Order situation near the assembly premises was going to be out of control.

reg : Trampling the child to death by a police constable.

Bogaram village of Keesara Mandal Revenue under Kusaiguda Police Station is a factious village. Sarvasri Chintala Mallesh, Ramarapu Ramulu and others attacked Sri M. Pochi Reddy, Sarpanch of Bogaram village on 7-8-1985 in which a case in Cr No. 113/85u/s 147, 307 IPC (attempt to murder) was registered at Kusaiguda Police station and investigation taken up by the S.I.-I of Kusaiguda Police Station of Malkajgiri Sub-Division. As all the accused were absconding Anticipatory bail for all the accused was refused. The local police were making efforts to arrest the accused who indulged in the above offence. A Police picket consisting of H.C. 31 and 4 P.Cs. were posted in the village to evert further clashes and to inform movements of the accused and keep peace in the village.

On 24-8-1985 a complaint was lodged at Kusaiguda Police Station by Ramarapu Ramulamma wife or Ramarapu Ramulu accused in the above case stating that P.C. God Srisailam of Kusaiguda Police Station who was on picket duty at Bogaram village entered into her house on 17-8-1985 at 11 P.M. in search of her husband who is one of the accusel in C. No, 113/85 while returning from the room the constable trampled her ten months old daughter Manjula resulting in her death subsequently. The Inspector of Police, Kusaiguda registered a case in Cr. No. 123/85 U/s. 174 Cr.P.C. and investigation was taken up. . In the presence of Mandal Revenue Officer, Keesara Dr. (Sri)Govindaiah, Professor, Forensic Science Gandhi Medical College, Hyderabad with his team exhumed the body of the child Manjula on 29-8-1985 and conducted post-mortem at the spot after the inquest by the M.R.O. Kee sara. In his short opinion the Professor of Forensic Medicine, Gandhi Medical College has opined that there are no injuries on the body and death due to violence is completely ruled out. Further investigation by the local police revealed that Dr. P. Venkatramana, Civil Assistant Surgeon, Ghatkesar, Ranga Reddy District treated the baby on

re : Laying of the papers on the Table of the House- Matters under rule 329 and 74 and Papers laid on the Table- Included in the Agenda to-day i.e.. 2-9-1985.

20-8-1985 at about 11 30 A.M. and certified vide O P.No. 14974 that she was suffering from pneumonia and referred the child to Nilofer Hospital, Hyderabad for further treatment. Dr. (Mrs) Najma R M.P. of Janata Clinic, Ghatkesar had also treated the child for "Infantile Pneumonia" in its worst condition on 20-8-1985. Similarly Sri Veeresham, R.M P. of Keesara treated the child on 18-8-1985 for pneumonia. From the above investigation based on official record and statements it is clear that the child died due to pneumonia. However, the Professor, Forensic Medicine Gandhi Medical College, has preserved the viscera for Chemical Examiners report which will take some time. The Professor of Forensic Medicine will give his final opinion about the cause of death on receipt of the Chemical Examiner's Report.

No Police entered in the house of Ramarapu Ramulamma on 17-8-85 and the allegations of the Police constable trampling the 10 month child to death is totally baseless and false.

## CALLING ATTENTION MATTERS

1222 encroachers were evicted from the road marginn on National High-way-5 by pass road between Maddilapalem and Buchirajupalem. All encroachers have been rehabilitated in Madhurawada village. Food supplies were also arranged to the evicted persons for three days. Necessary aminities like transport, foodgrains, medicines, electricity etc., were also provided in consultation with the department officials Each family has been alloted sixty square metres of house-site plots Welfare schemes under D.R.D.A. and Housing Corporation are being extended to the rehabilitation centres.

No complaints have been received in this regard.

re : Laying of the papers on the Table of the House- Matters under rule 329 and 74 and Papers laid on the Table- Included in the Agenda to-day i.e., 2-9-1985.

PAPERS LAID ON THE TABLE:

Copies of the notification issued under the following G.Os containing amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964, as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | G.O. Ms. No. 171, | TR & B | (Tr VII) | Dept, | dt. 10-5-1984 |
| 2 | G.O. Ms No. 182, | TR & B | (Tr VII) | Dept, | dt, 24-5-1984 |
| 3 | G O. Ms No. 183, | TR & B | (Tr VII) | Dept., | dt. 24-5-1984 |
| 4 | G.O. Ms. No. 184, | TR & B | (Tr. VII) | Dept. | dt. 24-5-1984 |
| 5 | G.O. Ms No. 211, | TR & B | (Tr. VII) | Dept., | dt. 22-6-1984 |
| 6 | G O. Ms. No. 240, | TR & B | (Tr. VII) | Dept., | dt. 21-7-1984 |
| 7 | G O. Ms. No 241, | TR & B | (Tr VII) | Dept, | dt. 21-7-1984 |
| 8 | G O. Ms No 311, | TR & B | (Tr. VII) | Dept., | dt. 7-11-1984 |
| 9 | G O. Ms. No 312, | TR & B | (Tr. VII) | Dept. | dt. 8-11-1984 |
| 10. | G.O. Ms No. 313, | TR & B | (Tr. VII) | Dept., | dt 8-11-1984 |
| 11. | G O. Ms No. 5, | TR & B | (Tr. VII) | Dept., | dt. 8-1-1985 |
| 12. | G.O. Ms. No 6, | TR & B | (Tr. VII) | Dept., | dt. 8-1-1985 |
| 13. | G.O Ms. No. 57, | TR & B | (Tr. VII) | Dept., | dt. 11-3-1985 |
| 14. | G.O. Ms. No. 58, | TR & B | (Tr. VII) | Dept., | dt. 11-3-1985 |
| 15. | G.O. Ms. No. 117, | TR & B | (Tr. VII) | Dept., | dt. 30-4-1985 |
| 16. | G.O. Ms. No. 249, | TR & B | (Tr. VII) | Dept., | dt. 16-7-1985 |
| 17. | G.O. Ms. No. 258, | TR & B | (Tr. VII) | Dept., | dt., 29-7-1985 |

A Copy of the notification issued in G.O. Ms. No. 137, TR&B (Tr. VII) Dept. dt. 12-4-1984 as required under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

Copies of the Special Orders issued in G.O. Ms. No 1156, Revenue, dt. 10-7-1984 and G.O. Ms. No. 917, Revenue, dt. 2-8-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

A copy of the Special Order issued in G.O Ms. No. 91, SW. Department, dt. 10-5-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Fourteenth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 2nd September, 1985.

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### PETRO-CHEMICAL COURSES IN ENGINEERING

131—

*756-Q-Sri R. Chenga Reddy (Nagari) :-Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state :

(a) Whether Government propose to introduce bachelors courses in Petro-chemical Engineering, Marine Engineering, B. Tech. correspondence course and Metalurgy in some of the colleges in the State; and

(b) If so, the names of colleges and the academic year from which these courses would be started ?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు

(ఎ) లేదండీ. రాష్ట్రంలో ప్రభుత్వ ఇంజనీరింగు కళాశాలలు ఏవీ లేవు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఇంజనీరింగు కళాశాలలు ఆయా విశ్వవిద్యాలయాల మేనేజిమెంటు క్రింద గాని, ప్రైవేటు మేనేజిమెంటు క్రిందగాని ఉంటున్నాయి. అందుచేత, పై కోర్సులను ఇంజనీరింగు కళాశాలల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించే విషయం ఉత్పన్నం కాదు. ఆ కోర్సులను విశ్వవిద్యాలయం కళాశాలల్లో ఇదివరకే నిర్వహిస్తున్నారు.

---

* An asterisk before the name indicates confirmation by the Member

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- మన దేశం పారిశ్రామికంగా ముందడుగు వేస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించవలసిన రోజులువచ్చాయి. మంత్రిగారు తమ సమాధానంలో లేదని, అవునని అన్నారు. ఏది లేదో, ఏది అవునో తెలియడం లేదు. మన రాష్ట్రంలో వున్న సహజ వనరులను ఉపయోగించుకొనడానికి వీలుగా కావలసిన టెక్నికల్ కోర్సులను పెడితే నిరుద్యోగ సమస్యను తీర్చడమే కాక వారికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుంది. మెరైన్ ఇంజనీరింగ్ కోర్స్ వల్ల డీప్ ఫిషింగ్‌కి ఉపయోగం వుంటుంది. రాయలసీమలో ఖనిజాలు బాగావున్నాయి కాబట్టి రాయలసీమలో ఈ కోర్సుని ప్రవేశపెట్టవచ్చు అందువల్ల మన వనరులను ట్యాప్ చేయడానికి వీలుగా కోర్సులు ప్రవేశపెడతారా ? కొన్ని యూనివర్శిటీలలో పెట్టారన్నారు. వాటికి యు జి సి అనుమతి యిచ్చిందా ? గ్రాంట్స్ వస్తున్నాయా ?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు :- ప్రభుత్వ అధీనంలో ఇంజనీరింగ్ కాలేజీలు ఏమీలేవు. అన్ని కాలేజీలు యూనివర్శిటీ అధీనంలో వుండి నడుస్తున్నాయి. ఇప్పటికీ వరంగల్ ఇంజనీరింగ్ కాలేజిలో మెటలర్జీ కోర్స్, కెమికల్ ఇంజనీరింగ్ ఎం టెక్, ఆంధ్ర యూనివర్శిటీలో బి.టెక్ కెమికల్ ఇంజనీరింగు, పెట్రో కెమికల్ ఇంజనీరింగు కోర్సులు నడుపుతున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో బైయో కెమికల్ ఇంజనీరింగు, మైనింగు నడుపుతున్నారు. వేంకటేశ్వర యూనివర్శిటీలో కెమికల్ ఇంజనీరింగు బి.టెక్ నడుపుతున్నారు. ఇప్పటికే అన్ని కాలేజీలలో సంవత్సరానికి 555 మంది తయారవుతున్నారు. అవసరమనుకొంటే ఈ యూనివర్శిటీలకు సూచన యివ్వడం జరుగుతుంది.

శ్రీ హెచ్.బి. నరస గౌడ్ (మడకసిర) :- అనంతపురంలో ఆయిల్ టెక్నాలాజికల్ ఇన్‌స్టిట్యూట్ 1939 నుంచి వుంది, ఈ మధ్య దానిని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ వారు స్వాధీనం చేసుకొన్నారు. దానిలో ఈ కోర్స్ పెడతామన్నారు. కాబట్టి అక్కడ కెమికల్ ఇంజనీరింగు కోర్స్ పెట్టేఆలోచన ఏమైనా వుందా లేదా ?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు :- ఆ ఇన్‌స్టిట్యూట్‌ని తీసుకొన్న విషయం వాస్తవం. దానిలో కెమికల్ ఇంజనీరింగు కోర్స్ పెట్టే విషయం తెలియదు. ఈ కోర్సులు నడుపుతున్న కాలేజీలకు యు జి సి పెర్మిషన్ యిచ్చినది. గ్రాంట్స్ వస్తున్నాయి.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : పెట్రో కెమికల్, మెరైన్ ఇంజనీరింగు కోర్సులు కొన్ని యూనివర్శిటీలలో వున్నాయి. అక్కడ సీట్స్ అన్నీ ఫిల్ అప్ అవుతున్నాయా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :- ఇంజనీరింగ్ సీట్స్ గురించి ఎంత డిమాండ్ వున్నది వారికి తెలియనిది కాదు. ఫిల్ ఆవ్ కాకపోవడమనే ప్రశ్నలేదు. మన రాష్ట్రములో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 5000 మంది నిరుద్యోగులుగా వున్నారు. ఈ పరిస్థితులలో ఇంకా అవసరమనుకొంటే ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టడానికి ఆలోచిస్తాం.

డా. కె. వీరయ్య (వేమూరు) :- చీరాల కాలేజీలో బి.ఎస్‌సి. కెమికల్ ఇంజనీరింగ్ కోర్స్ పెట్టడానికి అనుమతి యిచ్చారు. అక్కడ వసతి, పరికరాలు అన్నీ వున్నది లేనిదీ గమనించారా? (జవాబులేదు).

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :- డీప్ ఫిషింగ్‌కి మెరైన్ ఇంజనీరింగుకోర్సు చాలా ఉపయోగకరంగా వుంటుంది. అందువల్ల మెరైన్ ఇంజనీరింగు కోర్స్ పెట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- ఇప్పటికే రాష్ట్రములో ఉన్న ఇంజనీరింగు కాలేజీలలో వున్న కోర్సులగురించి చెప్పాను. అయినా వారు చెప్పిన సూచన పరిశీలింపబడుతుంది.

శ్రీ పి. శ్రీరాములు (వర్ధన్నపేట) :- మెరైన్ ఇంజనీరింగు, పెట్రోకెమికల్ ఇంజనీరింగు కోర్సులు కొన్నిచోట్ల వున్నాయన్నారు. జె ఎన్ టి యులో కాని, కాకతీయ యూనివర్శిటీలో కాని ఈ కోర్సులు లేవు. ఈ యూనివర్శిటీలలో ఈ రెండు సబ్జెక్ట్సు ప్రవేశపెడతారా? మనకు 800 కి.మీ. తీరప్రాంతం వుంది. గోదావరి బెల్టులో సర్వే చేస్తున్నారు. ఈ కోర్స్‌ల ప్రాముఖ్యత దృష్ట్యా ఆ యూనివర్శిటీలలో ఈ రెండు సబ్జెక్ట్సు పెడతారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :- ఉస్మానియా యూనివర్సిటీలో బైయో కెమికల్, మైనింగు ఇంజనీరింగు కోర్సులు వున్నాయి. ఆంధ్ర యూనివర్శిటీలో మెరైన్ ఇంజనీరింగు కోర్సు వుంది. తీరప్రాంతం వున్నందువల్ల కావలసిన చోట ఈ కోర్సులు ప్రవేశపెట్టడాని యూనివర్శిటీలకు సూచన యివ్వడం జరుగుతుంది.

శ్రీ కే. బాపిరాజు (కైకలూరు) : 5000 మంది అన్ ఎంప్లాయిడ్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ వున్నారన్నారు. అది అంత పెద్ద లెక్క కాదనుకొంటాను. అవసరాల దృష్ట్యా ఇంకా మన రాష్ట్రంలో ఇంజనీరింగు కాలేజీలు పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :- 5వేలమంది నిరుద్యోగులు వున్నారని చెప్పాను. ఈ సంవత్సరం మరో వేలమంది వస్తే మొత్తం పదివేలమంది నిరుద్యోగులవు

తారు. వీరిని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఇండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకొని కాలేజీలను పెంచే అవకాశం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :- ప్రశ్న 132 పోస్టుపోన్ చేయబడింది.

## COLLECTION OF REGISTRATION FEES

133—

* *1073-Q-Sri D. Venkata Rao (Hyderabad) :- Will the Minister for Revenue be pleased to state.

(a) Whether it is a fact that Registration fees is being collected from ryots even for purchase of lands regarding construction of poultry farms, dairy farms and cattle sheds etc., on par with the lands purchased for constructing houses ;

(b) whether this procedure will adversely affect the interests of the agricultural producers and ryots; and

(c) if so, the nature of remission, the Government is going to propose to reduce the burden on royts?

రెవెన్యూశాఖమంత్రి (శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :-

(ఎ) అవునండీ.

(బి) విధించే రుసుము ఒకే రీతిగా ఉంది. ఆ రుసుము వ్యవసాయ ఉత్పత్తివార్లు/ రైతుల ప్రయోజనాలకు ఏ మాత్రం భంగం కలిగించనంత స్వల్పంగా ఉంది. చేసే సర్వీసులకే ఈ రుసుమును విధించడం జరుగుతున్నది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. వెంకటరావు :- డైరీఫారమ్, కోళ్ళఫారం, పశువుల కొట్టాలు ముఖ్యంగా పేదవారు, బడుగువర్గాలు పెట్టుకొనేవి. కనుక వాటికి ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ ఫీజ్ తగ్గించే ఆలోచన చేస్తారా?

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- 1958లో ఈ రేటు నిర్ణయించారు. అప్పట్నుంచి పెంచలేదు. దానికి సంతోషించాలి. పదివేల రూపాయలలోపు ఒక్కపర్సెంటు, పదివేలకు మించి ప్రతి అయిదువందల రూపాయలకు ఆఫ్ పర్సెంటు మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజు చార్జి చేస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కు డి.ఆర్. డి. ఎ క్రింద పౌల్ట్రీఫారమ్స్ మొదలైన

వాటికి సహాయంచేయడం జరుగుతున్నది. దానిలో ఇబ్బందిలేదు. కనుక తగ్గించే ఆలోచనలేదు. ఇక పెంచే విషయం ఆలోచించాలి గాని తగ్గించే విషయం ఆలోచించడం న్యాయం కాదు.

శ్రీ డి. వెంకటరావు:- శ్రీ డి. ఆర్. డి. ఎ. సహాయం భూమి కొనటానికి కాదు కదా. ఆ సహాయం తరువాత అందుతుంది. కనుక పేదవర్గాలు ఈ ఫారమ్స్ పెట్టుకోవటానికి వీలుగా తగ్గించటానికి ఆలోచిస్తే బాగుంటుంది కదా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : కొనేటప్పుడు గాని, అమ్మేటప్పుడు కాని ఫలానా పర్సన్‌కు అని వ్రాసుకోరు. పౌల్ట్రీ ఫారమ్‌అని ఇల్లు కట్టుకొవచ్చు. మిస్ యూజ్ అయే ప్రమాదం వుంది కనుక రిజిస్ట్రేషన్ ఫీజ్ తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు.

శ్రీ హెచ్. బి. నరసగౌడ్ :- తరగతులు విభజించకుండా పనికిరాని భూమికి కూడా ఒకే రేటు వసూలు చేస్తున్నారు. కనుక భూమి క్లాసిఫికేషన్ జరిపించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఇప్పుడు ధరలు పెరిగాయి కనుక వాల్యూస్ నిర్ణయించాము. ఒక పద్ధతి ప్రకారం నిర్ణయించారు. అది అమలు జరుగుతున్నది.

## ROAD BRIDGE ON GODAVARI NEAR KOTIPALLY

134—

*876-Q-Sri Kudupudi Prabhakara Rao (Amallapuram)—Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) Whether there is any proposal to construct a Road Bridge across the river Godavari (Gowtami branch) near Kotipalli and Mukteswaram;

(b) Mhether the Government conducted any Traffic Survey and got any feasibility report about the Bridge;

(c) If so, when the work will be commenced and by whom the Bridge work executed ?

రవాణా రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

ఎ. అవునండీ.

బి. లేదండీ.

సి. మంజూరు లభించిన తరువాత, ఆ వంతెన నిర్మాణపు పని చేపట్టబడును.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- ఈ రకమైన బ్రిడ్జిన్ విషయంలో పూర్తిగా పరిశీలించవలసిందని కేంద్రప్రభుత్వం నుండి ఏమైనా కమ్యూనికేషన్ వచ్చిందా ? కట్టిన తరువాత వాటిపై యాబ్సల్యూట్ రైట్స్ కంట్రాక్టర్లకు ఇచ్చే అవకాశం వున్నదా ? టోల్ గేట్ గవర్నమెంటు ఫిక్స్ చేస్తుందా లేక కంట్రాక్టర్లు అడిగిన రేటును మనం అంగీకరించడం జరుగుతుందా ?

శ్రీ కె. జానారెడ్డి :- కేంద్రప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల ద్వారా ప్రైవేటు వ్యక్తుల ద్వారా బ్రిడ్జెస్ నిర్మాణం చేయడం మంచిదనే సూచనాపత్రం గవర్నమెంటుకు అందింది, ఏవిధంగా అనేది కేంద్రప్రభుత్వం నిర్ణయించలేదు. ఇంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం కోటిపల్లి వంతెనకు పిలవడం జరిగింది. వారందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో వారు కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశారు. నిర్ణయం తీసుకోటానికి ముగ్గురు వ్యక్తులతో కమిటి వేయడంజరిగింది. ఈ నెలాఖరుకు రిపోర్టు సబ్మిట్ చేయాలని చెప్పడం జరిగింది. రిపోర్టు వచ్చిన తరువాత విషయాలన్నీ తెలుస్తాయి. టోల్ గేట్ రాష్ట్రప్రభుత్వమే నిర్ణయించాలనివుంది. ఒక కాలపరిమితి వరకూ వసూలుచేసు కోటానికి అనుమతిస్తుంది. యాబ్సల్యూట్ రైట్ రాష్ట్రప్రభుత్వానికే వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కిరేకల్) :- బ్రిడ్జిస్ టేకప్ చేయటానికి నిర్ణయించామన్నారు. దాని ఎస్టిమేటెడ్ కాస్టు ఎంత ? ప్రైవేటువారికి ఇచ్చేటప్పుడు ఎంత వడ్డీ వేసుకోటానికి ఇస్తారు ? అసలు ప్రభుత్వపాలసీ ఏమిటి ? కంట్రాక్టు షరతులు ఏమిటి ? స్టాండర్డ్ ఆఫ్ వర్క్ ఎవరు పరిశీలిస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ వంతెనకు పన్నెండున్నర కోట్లరూపాయలు అవుతుందని అంచనా వెయడం జరిగింది. వివరంగా ఎస్టిమేట్లు తయారుచేయడం జరగలేదు. ప్రైవేటువారికి ఇవ్వాలా, ఏ విధంగా చెయ్యాలనే విషయాలపై చర్చలు జరుగుతున్నాయి. దానిపై కమిటి వేయడం జరిగింది. ఆ కమిటి రిపోర్టు సబ్మిట్ చేయలేదు.

శ్రీ కె. జనారెడ్డి: కంటిన్యూడ్ :- ఆ విషయములో రాష్ట్రప్రభుత్వము యొక్క పూర్తి అజ్మాయిషీ వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- వారికి ఎంత లాభం వేసుకోడానికి అవకాశం యిస్తున్నారు ? స్టాండర్డు ఆఫ్ వర్కును ఎవరుచూస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వ సూపర్విజన్‌లోనే పని జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్) :- 2 వంతెనల నిర్మాణానికి సంబంధించి మంత్రిగారు చెప్పింది ఏమంటే, కేంద్రము సూచన ప్రాయంగా అనుమతించింది అన్నారు. ఆ అనుమతిని మీరు కోరారా ? లేకపోతే కేంద్రమే గైడ్‌లైన్సు యిచ్చిందా ప్రైవేటు కాంట్రాక్టర్సుకు యివ్వడానికి ?

శ్రీ కె. జానారెడ్డి :- మేము కేంద్ర ప్రభుత్వాన్ని కోరి వుండలేదు, రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచన చేసిన తరువాత పేపర్సులో ప్రకటన చేయడం జరిగింది. ఈ లోపల కేంద్రం నుండి కూడ యీ సూచన వచ్చింది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- వారు ఎందుకు చేస్తారు ? గతములో ఎప్పుడు కూడ యీ ట్రెడిషను మన రాష్ట్రములో లేదు. వంతెనల నిర్మాణం ప్రైవేటు కాంట్రాక్టర్సు చేత చేయించబడె ఆనవాయితీ మన రాష్ట్రములో లేదు. అయినప్పుడు వారు యీ సూచన ఎందుకు చేశారు ? మీరుకోరారా అంటే దానికి చెప్పకుండా దాటవేస్తున్నారు. వారు చేశారంటే ఎందుకు చేశారు ?

శ్రీ కె. జానారెడ్డి :- మేము కోరలేదు అని చెప్పివున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- దానికి ఒక చట్టం లేకుండా ఎలా చేస్తారు ? లీగల్‌గా స్టాట్యూటరీ ప్రొవిజన్ ఏమివుంది ? ఏదో మేము అనుకున్నామంటే మీ మనస్సులో అది కూడ స్పష్టంగాలేదు. అట్లా యివ్వదలచుకున్నామంటే చట్టబద్ధంగా ప్రొవిజన్ వుందా ?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ విషయం కొత్తగా వున్నది గాబట్టి యీ ఆలోచన వచ్చిన వెంటనే యీ ఆలోచన ప్రకటిస్తే దాని రియాక్షను ఏ విధంగా వుంటుంది, ఎంత మంది తయారు అవుతారు అనేది తెలుసుకోడానికి...

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- చట్టం లేకుండా ఎట్లా ఆలోచన చేస్తారు ?

శ్రీ కె. జానారెడ్డి :- దానికి లీగల్ పరిస్థితులు ఏ విధంగా వుంటాయి, యితర పరిస్థితులు ఏ విధంగా వుంటాయి. యితర దేశాలలో ఎక్కడైనా వుందా, వాటి లీగల్ పొజిషన్ ఏమిటి, ఏ విధమైనటువంటి పద్ధతిలో చేయాలనే దానికి ఒక కమిటీని నియమించడం జరిగింది. చీఫ్ ఇంజనీరు, ప్రొఫెసరు సత్యనారాయణగారు, రాఘవాచారిగారు, రీజినల్ యింజనీరింగు కాలేజీ ప్రొఫెసరు - యీ ముగ్గురితో ఒక కమిటీని వేయడం జరిగింది. లీగాలిటీ యితర విషయాలు అన్ని ఆలోచన చేస్తున్నారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత అది పరిశీలనకు తీసుకోబడుతుంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్లా) :- ప్రభుత్వానికి అభిప్రాయంరాగానే అమెరికాలో వుంది. యితర దేశాలలో వుంది గాబట్టి చేద్దాము అన్నారు. కమిటీని వేశారు. ప్రొఫెసర్సు వున్నారు. యింజనీర్సు వున్నారు. మనకు యిప్పుడున్నటువంటి రాజ్యాంగం ప్రకారం యిప్పుడున్నటువంటి నిబంధనల ప్రకారం అయితే పబ్లిక్ సెక్టారులో ప్రభుత్వం అయినా చేయాలి లేకపోతే ప్రభుత్వం కాంట్రాక్టర్సు ద్వారా అయినా చేయించాలి. అది కూడ ప్రభుత్వం చేసినట్లుగానే. కాబట్టి సంపూర్ణంగా ప్రైవేటు వ్యక్తులకు యిచ్చే పద్ధతి యిప్పుడున్నటువంటి పద్ధతిలో కొనరావడం లేదు. ప్రభుత్వం తలచుకొంటే అటువంటి అవకాశం చేజిక్కించుకోదానికి ప్రత్యేకమైనటువంటి ఒక చట్టాన్ని తీసుకురావాలి. వేరే మార్గం లేదు. లీగల్ డిపార్టుమెంటుతో ఎగ్జామిన్ చేయించారా? లేకపోతే ప్రొఫెసర్సుకు అప్పజెప్పి అన్ని ఆలోచన చేయుమని చెప్పారా? ఇటువంటి బృహత్తర విషయాల మీద శాసనసభలో చర్చకు పెట్టి అవసరమైన కమిటీల ద్వారా పరిశీలింపజేసే బదులు ఒకరిద్దరు ప్రొఫెసర్సుకు అప్పజెప్పడం అంటే ఆషామాషీగా వుంటుంది. ఇంత బృహత్తరమైనటు వంటి కార్యక్రమం గురించి శాసనసభలో చర్చకు పెట్టడానికి, లీగల్‌గా ఎగ్జామిన్ చేయించ డానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ కె. జానారెడ్డి :- లీగల్‌కు సంబంధించిన అన్ని విషయాలతోపాటు వారి చర్చించి లీగల్ సలహాలు తీసుకొని-రిపోర్టు సబ్మిట్ చేసిన తరువాత ఉన్నటువంటి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వుంటే, చట్టానికి సవరణలు అవసరమైతే అసెంబ్లీ ముందుకు వస్తాము. అప్పుడు యీ విషయాలు అన్ని కూలంకుషంగా చర్చించడానికి అవకాశం వుంటుంది.

శ్రీ వి. మోహన రంగారావు (విజయవాడ పడమర) :- హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్ళే నేషనల్ హైవే మీద నల్లగొండ జిల్లాలో కట్టంగూర్ వద్ద చిన్న బ్రిడ్జి వుంది. దాదాపు నాలుగైదు సంవత్సరాల నుండి సుంకం వసూలు చేస్తున్నారు? ఇప్పటికే వసూలు చేస్తున్నారు. దానికి కాలపరిమితి ఏమైనా వుందా? గోదావరిలాంటి పెద్ద బ్రిడ్జిల మీద తీసివేయడం జరిగింది. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుందని అభిప్రాయం వుంది. దానిని రౌడీ మామూలుగా ఫీల్ అవుతున్నాము. లెజిస్లేటర్సుకు ఏమైనా ఎగ్జామిషన్ వుందా?

శ్రీ కె. జానారెడ్డి :- సెంట్రల్ గవర్నమెంటు ద్వారా కట్టబడినటువంటి బ్రిడ్జెస్‌కు యింతకు ముందు లేదు. కొద్ది సంవత్సరాలకు పూర్వము ఆ పద్ధతి ప్రవేశపెట్టి 20 లక్షలు, 25 లక్షలుపైబడిన బ్రిడ్జిలకు వసూలు చేయాలనే నియమం అక్కడ కొనసాగు తున్నది. సెంట్రల్ గవర్నమెంటు ద్వారా కట్టబడినటువంటి-నేషనల్ హైవే మీద- ఏ బ్రిడ్జిని అయినా సరే, ఆ డబ్బు పూర్తి అయ్యేవరకు-సెంట్రల్ గవర్నమెంటు వసూలు